1st Year Happy Work Anniversary.

షణ్ముఖ SHANMUKHAVELUGU వెలుగు

RNI : APTEL / 2023 / 89152

ప్రతి వార్త వెలుగు వైపు | తెలుగు దినపత్రిక

Good for Health | Best for Readers | THE POWER OF RK PEN

సంపుటి : 03 సంచిక : 172 | సోమవారం 29 జూన్ 2026 పేజీలు 8 వెల : రూ.3

Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.



# ప్రధాని మోదీకి సీషెల్స్ అత్యున్నత పురస్కారం

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, జూన్ 28)

ప్రధాని మోదీకి మరో అరుదైన గౌరవ పురస్కారం లభించింది. సీషెల్స్ దేశ అత్యున్నత 'గార్డియన్ ఆఫ్ ది బ్లూ హారిజన్' పురస్కారాన్ని ఆయన అందుకున్నారు. ఆ దేశ అధ్యక్షుడు ప్యాట్రిక్ హెర్మినీ ఆయనకు అవార్డు అందజేశారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం, సుస్థిర అభివృద్ధి సాధించడంలో ప్రపంచ దేశాలకు నాయకత్వం వహిస్తున్నందుకుగానూ సీషెల్స్ ఈ పురస్కారాన్ని ప్రదానం చేసింది.

దీనిపై ప్రధాని మోదీ స్పందిస్తూ సీషెల్స్ దేశ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు దోహదం చేస్తున్న భారత ప్రజలందరికీ ఈ అవార్డును అంకితం చేస్తున్నట్లు ఎక్స్ వేదికగా వెల్లడించారు. "ఈ అవార్డును అత్యంత గౌరవంగా స్వీకరిస్తున్నా. వాతావరణ మార్పులతో సతమతమవుతూ, పర్యావరణ పరిరక్షణకు పాటుపడుతున్న అన్ని దేశాల ప్రజలకు ఈ పురస్కారాన్ని అంకితం చేస్తున్నా. అందరూ ఏకమై పర్యావరణ పరిరక్షణకు పూనుకోవాల్సిన అవసరం ఉంది. మన గ్రహాన్ని మరింత పచ్చగా, సుస్థిరంగా మార్చేందుకు భారత్ సిద్ధంగా ఉంది. కానీ, అందుకు అన్ని దేశాలూ ముందుకు రావాలి. అప్పుడే అది సాధ్యపడుతుంది" అని మోదీ పేర్కొన్నారు. వాతావరణ పరిరక్షణ అంశంలో ప్రధాని మోదీకి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం ఇదే తొలిసారి కాదు. ఆహార భద్రత, వ్యవసాయంలో తీసుకొస్తున్న మార్పులు, ▶మిగతా 2లో



# పేదలకు ఉపాధి కల్పిస్తే ఓర్వలేరా జగన్?: మంత్రి లోకేశ్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 28)

స్మార్ట్ కిచెన్ల ద్వారా ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు మంచి రుచికరమైన భోజనం పెడుతుంటే వైకాపా అధినేత జగన్ ఓర్వలేకపోతున్నారని విద్యాశాఖమంత్రి నారా లోకేశ్ ధ్వజమెత్తారు. స్మార్ట్ కిచెన్ల ద్వారా మహిళలు, పేదలకు ఉపాధి కల్పిస్తుంటే జగన్ తట్టుకోలేకపోతున్నారన్నారు. కడప జిల్లాలో 5 స్మార్ట్ కిచెన్లను పైలట్ ప్రాజెక్టుగా చేపట్టామని.. హెడ్ కుక్స్, అసిస్టెంట్ కుక్స్, హెల్పర్లు, డ్రైవర్లకు ఉపాధి కల్పిస్తున్నామన్నారు. వీటితోపాటు జిల్లాలో 33 స్మార్ట్ కిచెన్లు ఏర్పాటుచేసి.. 392 మందికి ఉపాధి కల్పించబోతున్నామని పేర్కొన్నారు. స్మార్ట్ కిచెన్ల ద్వారా ఎంతో మందికి ఉపాధి కల్పిస్తుంటే జగన్‌క్ బాధ ఎందుకని లోకేశ్ ప్రశ్నించారు. పేదలు బాగుపడితే చూడలేకపోతున్నారా? అని నిలదీశారు.

# భాజపా తీరు ప్రమాదకరం సీపీఎం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 28)

కేంద్రంలో అధికార భాజపా ప్రతిపక్షాలను బలహీన పరిచి పార్లమెంటులో బలాన్ని పెంచుకోజూస్తోందని కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్టు) శనివారం ఆరోపించింది. రాజకీయ పార్టీల్లో చీలికలు, ఫిరాయింపులు ప్రోత్సహించి ప్రతిపక్షాన్ని బలహీనపరిచేందుకు అధికార భాజపా చేస్తున్న ప్రయత్నాలపై పొలిట్‌బ్యూరో విస్తృతంగా చర్చించిందని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎం.ఏ బేబీ వెల్లడించారు. శనివారం నాటితో ముగిసిన రెండు రోజుల పొలిట్ బ్యూరో సమావేశ వివరాలను ఆయన వివరించారు. తృణమూల్ కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ, శివసేన (యూబీటీ)లలో భాజపా చీలికలు, ఫిరాయింపుల్ని ప్రోత్సహించిన తీరును ఆయన తప్పుపట్టారు. ఈ అంశంపై దేశ వ్యాప్త రాజకీయ ప్రచారాన్ని చేపడతామని బేబీ ప్రకటించారు. ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలతోపాటు ఇతర అన్ని పార్టీలతో దీనిపై చర్చిస్తామన్నారు. వచ్చే నెల 11 నుంచి 13 వరకు నిర్వహించనున్న పార్టీ కేంద్ర కమిటీ సమావేశంలో ▶మిగతా 2లో

# ఉమ్మడి కుటుంబ వ్యవస్థ.. మళ్లీ రావాలి




- జాతీయ ఇమ్యునైజేషన్ డేలో భాగంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం
- ఉమ్మడి కుటుంబ వ్యవస్థ పునరుద్ధరణ కావాలని ఆకాంక్షించిన చంద్రబాబు
- పిల్లల పెంపకంలో తండ్రులు కూడా బాధ్యత పంచుకోవాలని సూచన
- సంతానాన్ని భారంగా కాకుండా సంపదగా చూడాలన్న ముఖ్యమంత్రి
- రాష్ట్రవ్యాప్తంగా 49.20 లక్షల మంది చిన్నారులకు పోలియో చుక్కల లక్ష్యం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 28)

రాష్ట్రంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ మళ్లీ తిరిగి రావాలని, పిల్లల పెంపకం కేవలం తల్లి బాధ్యత మాత్రమే కాదని, తండ్రులు కూడా ఆ బాధ్యతను పంచుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. సంతానాన్ని భారంగా చూసే ధోరణి పోయి, వారిని సంపదగా భావించే పరిస్థితి రావాలని ఆయన ఆకాంక్షించారు. జాతీయ ఇమ్యునైజేషన్ డే సందర్భంగా ఆదివారం అమరావతిలోని తన క్యాంపు కార్యాలయంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేశారు. అనంతరం ముఖ్యమంత్రి చిన్నారుల తల్లిదండ్రులతో ఆప్యాయంగా ముచ్చటించారు. పిల్లలను ఎత్తుకుని ఆడించారు. వారి ఆరోగ్య వివరాలు, వ్యాక్సినేషన్ షెడ్యూల్ గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న అన్ని రకాల టీకాలను నిర్ణీత సమయంలో తప్పనిసరిగా వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పల్స్ పోలియో కార్యక్రమం అమలుకు చేసిన ఏర్పాట్లను కుటుంబ సంక్షేమ శాఖ అధికారులు సీఎంకు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా మూడు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో 5 ఏళ్లలోపు వయసున్న సుమారు 49.20 లక్షల మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన తల్లిదండ్రులతో చంద్రబాబు ప్రత్యేకంగా మాట్లాడారు. ఉద్యోగాలు చేసే మహిళలు పిల్లల పెంపకాన్ని ▶మిగతా 2లో

# మళ్లీ భగ్గుమన్న పశ్చిమాసియా..

- కువైట్, బహ్రెయిన్‌లోని అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ క్షిపణి దాడులు
- తమపై అమెరికా జరిపిన దాడులకు ప్రతీకారంగా ఈ చర్య చేపట్టినట్లు ఇరాన్ ప్రకటన
- ఇరు దేశాల మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం ఉల్లంఘన



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, జూన్ 28)

పశ్చిమాసియాలో మరోసారి ఉద్రిక్తతలు భగ్గుమన్నాయి. కువైట్, బహ్రెయిన్‌లలో ఉన్న అమెరికా సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని ఇరాన్ బాలిస్టిక్ క్షిపణులు, డ్రోన్లతో దాడులు చేసింది. కువైట్‌లోని అలీ అల్ సేలం ఎయిర్‌బేస్, బహ్రెయిన్‌లోని పోర్ట్ సల్మాన్‌లో ఉన్న అమెరికా ఫిఫ్త్ ఫ్లీట్‌పై ఈ దాడులు జరిగినట్లు ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ ధృవీకరించింది. ▶మిగతా 2లో

# అది ప్రభుత్వమా, గూండాల రాజ్యమా? చంద్రబాబుపై వైఎస్ జగన్ ఫైర్

- అమరావతిలో వైసీపీ నేతలపై జరిగిన దాడిని ఖండించిన జగన్
- చంద్రబాబే ఈ దాడిని ఉసిగొల్పారని తీవ్ర ఆరోపణ
- ఈ దుష్ట సంప్రదాయానికి రెట్టింపు స్పందన ఉంటుందని హెచ్చరిక



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 28)

రాష్ట్రంలో ప్రభుత్వం నడుపుతున్నారా లేక గూండాల రాజ్యాన్ని కొనసాగిస్తున్నారా? అంటూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అమరావతిలో పర్యటిస్తున్న వైసీపీ మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలపై జరిగిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ దాడులను చంద్రబాబే స్వయంగా ఉసిగొల్పారని ఆరోపిస్తూ ▶మిగతా 2లో

# శ్రీవారి సేవలో అనంత్ అంబానీ.. టీటీడీకి రూ.27.5 కోట్ల భారీ విరాళం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 28)

ప్రముఖ పారిశ్రామికవేత్త, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేశ్ అంబానీ కుమారుడు అనంత్ అంబానీ నేడు తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన టీటీడీకి భారీ విరాళం ప్రకటించారు. తిరుమల ఘాట్ రోడ్లలో పర్యావరణ పరిరక్షణకు దోహదపడేలా రూ.27.5 కోట్ల వ్యయంతో 25 ఎలక్ట్రిక్ బస్సులను విరాళంగా

# మత్స్యకార గ్రామాలను అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తాం: మంత్రి అనిత



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 28)

కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేశామని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. మత్స్యకారులకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం బోయపాడు, దొండవాక తీరాల్లో రెండు ఫిష్ ల్యాండింగ్ కేంద్రాలకు మరో మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డితో కలిసి ▶మిగతా 2లో

# పేద పిల్లలకు మంచి భోజనం పెడుతుంటే ఏడుపా?..

- స్మార్ట్ కిచెన్లపై జగన్ ఆరోపణలను ఖండించిన మంత్రి లోకేశ్
- ఉన్నవారి ఉపాధికి ఢోకా లేకుండానే అదనపు ఉద్యోగాలు కల్పిస్తున్నామని వెల్లడి
- కుక్-కమ్-హెల్పర్ల వేతన బకాయిల ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని స్పష్టీకరణ
- పేద విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడమే లక్ష్యమని వివరణ
- పేదల సంక్షేమాన్ని చూసి జగన్ ఓర్వలేకపోతున్నారని విమర్శ



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 28)

ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేస్తున్న స్మార్ట్ కిచెన్ల వ్యవహారంపై ప్రతిపక్ష నేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న ఆరోపణలపై రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా స్పందించారు. స్మార్ట్ కిచెన్ల ద్వారా ఎవరి ఉపాధి పోదని, పైగా కొత్త ఉద్యోగాలు వస్తాయని స్పష్టం చేశారు. పేద విద్యార్థులకు రుచి, శుచితో కూడిన నాణ్యమైన భోజనం అందిస్తుంటే జగన్ ఓర్వలేకపోతున్నారని ఆయన విమర్శించారు. ఉపాధి కల్పనపై మాట్లాడుతూ.. "వైఎస్సార్ కడప జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా ఐదు స్మార్ట్ కిచెన్లు ▶మిగతా 2లో



# అమరావతిపై వైసీపీ కక్షగట్టింది

## మంత్రి నాదెండ్ల మనోహర్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 28)

రాష్ట్ర రాజధాని అమరావతిపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కక్షగట్టి వ్యవహరిస్తోందని, అక్కడ జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే దాడులకు తెగబడుతోందని ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. శనివారం రాజధాని ప్రాంతంలో వైసీపీ నేతల పర్యటన ▶మిగతా 2లో

## ఘనంగా మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి వేడుకలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 28)
బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో ఒంగోలు రంగారాయుడు చెరువు దగ్గర గల మాజీ ప్రధానమంత్రి పీ వీ నరసింహారావుకు ఘనంగా 105 జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ పెద్దలు మహంకాళి శేషయ్య, మద్దులూరి హరి, టీవి శ్రీరామ్మూర్తి, ఆదిపూడి శాండిల్య, కామరాజుగడ్డ కుసుమకుమారి, మైనంపాటి సాయికుమార్, పొన్నలూరి శ్రీనివాస, ఫణి, మారుతి, వినయ్, ఇతర బ్రాహ్మణులు పాల్గొన్నారు.

## స్పష్టమైన ఉచ్చారణ భాషా జ్ఞానానికి పునాది ఒంగోలు చిన్మయా మిషన్ ప్రబోధకులు స్వామి సత్యాత్మానంద



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 28)
ప్రతి అక్షరాన్ని స్పష్టంగా పలకగలడం నిజమైన భాషా జ్ఞానానికి పునాది వంటిదని ఒంగోలు చిన్మయ మిషన్ నిర్వాహకులు స్వామి సత్యాత్మానంద పేర్కొన్నారు. ఆదివారం ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరి పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం చిన్మయ మిషన్ తోడ్పాటుతో శ్రీగిరి గో క్షేత్ర భవన్ లో నిర్వహించిన శ్రీగిరి చిన్మయ బాల విహార్ శిక్షణా తరగతులలో స్వామి సత్యాత్మానంద పాల్గొని విద్యార్థులకు తెలుగు వర్ణమాలలోని అక్షరాలను ఏది ఎలా పలకాలో స్పష్టంగా తెలియజేశారు. స్పష్టమైన భాషా జ్ఞానం వల్ల శ్లోకాలు పద్యాలు ఇతర విషయాలు చక్కగా నేర్చుకోగలుగుతారని వివరించారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. శ్రీ గిరి దేవస్థానం నిర్వాహకులు ప్రసాదాలు అంద చేశారు. ఎస్ పద్మావతి, ఎంవిఎస్ శాస్త్రి నిర్వహణా సహకారం అందజేశారు.



## విద్యుత్ ట్రాన్స్ఫారమ్ దొంగిలించిన దొంగలు

(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జూన్ 28)
మండలంలోని గొబ్బూరు గ్రామ పొలాలలో చేకూరి కిట్టయ్య అనే రైతు పొలంలో శుక్రవారం రాత్రి దొంగలు విద్యుత్ ట్రాన్స్ఫారంను ధ్వంసం చేసి అందులో గల విలువైన కాపర్ వైర్‌ను దొంగిలించారు. రైతులకు అదును సమయంలో దొంగలు దుశ్చర్యకు పాల్పడడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ప్రభుత్వ చలానాలు చెల్లించి ఏర్పాటు చేసుకున్న విద్యుత్ ట్రాన్స్ఫారం దొంగలు దొంగిలించడంతో రైతు ఇబ్బందులకు గురవుతున్నాడు. అదునుకాలం లొ విత్తనాలు విత్తుకోవలసిన సమయంలో విద్యుత్తు లేకపోవడంతో పొలానికి నీరు అందించేందుకు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి పొలాలలో ట్రాన్స్ఫారం దొంగిలించే దొంగలను అదుపు చేయాలని రైతులు కోరారు.

## పోలియో రహిత సమాజమే లక్ష్యం
### చిన్నారికి పోలియో చుక్కలు వేసిన ఎమ్మెల్యే తాటిపత్రి చంద్రశేఖర్




(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, జూన్ 28)
యర్రగొండపాలెం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో నిర్వహించిన జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే తాటిపత్రి చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హాస్పిటల్‌లో చిన్నార్లకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఐదేళ్ల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, వారి భవిష్యత్తుకు రక్షణ కల్పించాలన్నారు. నియోజకవర్గంలో ప్రతి ఒక్క చిన్నారికి ఈ చుక్కలు అందేలా వైద్య సిబ్బంది, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు వైస్సార్సీపీ ముఖ్య నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్యులు, హాస్పిటల్ సిబ్బంది, వైస్సార్సీపీ శ్రేణులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

## భాజపా తీరు ప్రమాదకరం సీపీఎం

కేరళలో ఓటమి, పశ్చిమ బెంగాల్‌లో ఘోర పరాజయం నేపథ్యంలో పార్టీ బలహీనతలు, వైఫల్యాలను తెలియజేసే ఒక సవరణ పత్రంపై చర్చిస్తామన్నారు. ప్రజా ఉద్యమాలు, వ్యవస్థాగత నిర్మాణాలను పక్కన పెట్టి ఎన్నికల్లో పాల్గొనేందుకే ప్రాధాన్యమిస్తున్న ప్రస్తుత విధానాన్ని కూడా సమీక్షిస్తామన్నారు.

## ప్రధాని మోదీకి సీషెల్స్ అత్యున్నత పురస్కారం

సుస్థిర అభివృద్ధి తదితర అంశాల్లో ఆయన చేసిన కృషికి గానూ మే 2026లో ప్రపంచ వ్యవసాయ, ఆహార సంస్థ (ఎఫ్ఏఓ) ఆయనకు 'అగ్రికోలా మెడల్'ను బహూకరించింది. 2018లో సుస్థిర ఆర్థికాభివృద్ధి, ప్రపంచ సహకారం, సమ్మిళిత అభివృద్ధి రంగాల్లో ఆయన సేవలకుగానూ సియోల్ శాంతి బహుమతి వరించింది. అదే ఏడాది ఐక్యరాజ్యసమితి.. 'ఛాంపియన్స్ ఆఫ్ ది ఎర్త్' అవార్డుతో సత్కరించింది.

## మళ్లీ భగ్గుమన్న పశ్చిమాసియా..

ఒక రోజు క్రితం అమెరికా తమ భూభాగంలోని ఐదు ప్రాంతాలపై దాడులు జరిపిందని, దానికి ప్రతీకారంగానే ఈ చర్యలు తీసుకున్నామని ఇరాన్ స్పష్టం చేసింది.హోర్ముజ్ జలసంధి సమీపంలో చమురు ట్యాంకర్‌పై ఇరాన్ డ్రోన్ దాడికి పాల్పడటంతో అమెరికా ప్రతీకార చర్యలు ప్రారంభించింది. ఈ దాడులు, ప్రతిదాడుల పరంపరతో ఇరు దేశాల మధ్య జూన్ 17న కుదిరిన 60 రోజుల కాల్పుల విరమణ ఒప్పందం పూర్తిగా నీరుగారిపోయింది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను తగ్గించేందుకు పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో ఈ ఒప్పందం కుదిరింది. కానీ, తాజా పరిణామాలతో శాంతి ప్రయత్నాలకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది.

ఈ దాడులను కువైట్, బహ్రెయిన్ తీవ్రంగా ఖండించాయి. తమ సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశాయి. మరోవైపు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర స్వరంతో స్పందించారు. ఇరాన్ కనుక ఒప్పందాలను ఉల్లంఘిస్తూ దాడులకు పాల్పడితే, ఆ దేశం "ఇకపై ఉనికిలో ఉండదు" అని తీవ్రంగా హెచ్చరించారు.

ఇరాన్ విదేశాంగ శాఖ మాత్రం అమెరికాయే ఒప్పందాన్ని ఉల్లంఘించిందని, తమ సార్వభౌమత్వాన్ని కాపాడుకుంటామని తేల్చి చెప్పింది. ఖతార్, యూఏఈ, జోర్డాన్ వంటి దేశాలు ఇరుపక్షాలు సంయమనం పాటించాలని విజ్ఞప్తి చేశాయి. ఈ దాడుల్లో అమెరికా సిబ్బందికి ఎలాంటి నష్టం జరగలేదని ప్రాథమిక సమాచారం. అయితే, బహ్రెయిన్‌లో ఓ నివాస భవనం దెబ్బతినడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

## అది ప్రభుత్వమా, గూండాల రాజ్యమా?: చంద్రబాబుపై వైఎస్ జగన్ ఫైర్

'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఆయన వరుస పోస్టులు చేశారు.రాజధాని ప్రాంత రైతుల ఆహ్వానం మేరకు సీఆర్డీయే పరిరక్షణ కమిటీతో కలిసి వెళ్తున్న తమ పార్టీ నేతలపై దాడి చేయించడం ద్వారా పట్టపగలే ప్రజాస్వామ్యాన్ని హననం చేశారని జగన్ మండిపడ్డారు. కొందరు పోలీసు అధికారులు దగ్గరుండి ఈ దాడిని సమన్వయం చేయడం అత్యంత దారుణమని విమర్శించారు. అమరావతి పేరుతో జరుగుతున్న అవినీతి, రైతులపై సాగుతున్న దౌర్జన్యాలు బయటపడకుండా ఉండేందుకే ఇటువంటి దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు.

భూములు ఇవ్వని రైతులను భూసేకరణ నోటీసులతో వేధించడం, వారి పొలాలకు వెళ్లే మార్గాలను ధ్వంసం చేయడం, అక్రమంగా మట్టి తవ్వకాలు జరపడం వంటి దారుణాలకు ప్రభుత్వం ఒడిగడుతోందని జగన్ ఆరోపించారు. కొండవీటి వాగు నీటిని బలవంతంగా పొలాల్లోకి మళ్లించి, రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు."నేడు మీరు మొదలుపెట్టిన ఈ దుష్ట సంప్రదాయానికి, భవిష్యత్తులో రెట్టింపు స్పందన ఉంటుంది. ప్రజలు మిమ్మల్ని ఎన్నటికీ క్షమించరు," అని చంద్రబాబును హెచ్చరించారు. ఈ దాడులకు వైసీపీ తలవంచదని, అమరావతి రైతులు, బాధితులకు తమ పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని జగన్ స్పష్టం చేశారు.

## శ్రీవారి సేవలో అనంత్ అంబానీ.. టీటీడీకి రూ.27.5 కోట్ల భారీ విరాళం

ఇవ్వనున్నట్లు తెలిపారు.ఇవాళ తెల్లవారుజామున ఆలయానికి చేరుకున్న అనంత్ అంబానీ, శ్రీవారి సుప్రభాత సేవలో పాల్గొన్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం ఆలయ పండితులు ఆయనకు వేదాశీర్వచనం అందించారు. టీటీడీ అధికారులు శేషవస్త్రంతో సత్కరించి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా టీటీడీ అధికారులతో సమావేశమైన అనంత్ అంబానీ, తిరుమలలో జరుగుతున్న సేవా కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ భేటీలోనే ఆయన భారీ విరాళంపై ప్రకటన చేశారు. కేవలం ఎలక్ట్రిక్ బస్సులను అందించడమే కాకుండా వాటి నిర్వహణకు అవసరమైన ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు కూడా నిధులు సమకూరుస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా ఈ బస్సులను నడిపే డ్రైవర్ల జీతభత్యాలను సైతం పూర్తిగా రిలయన్స్ సంస్థే భరిస్తుందని స్పష్టం చేశారు. అనంత్ అంబానీ తీసుకున్న ఈ నిర్ణయంపై టీటీడీ అధికారులు హర్షం వ్యక్తం చేశారు.మరోవైపు వారాంతం కావడంతో తిరుమలలో భక్తుల రద్దీ గణనీయంగా పెరిగింది. సర్వదర్శనం టోకెన్లు లేని భక్తులకు శ్రీవారి దర్శనానికి దాదాపు 24 నుంచి 26 గంటల సమయం పడుతోంది. ఈ రద్దీని దృష్టిలో ఉంచుకుని, సాధారణ భక్తులకు ప్రాధాన్యత ఇచ్చేందుకు సోమవారం నాటి వీఐపీ బ్రేక్ దర్శనాలతో పాటు శ్రీవాణి దర్శనాలను కూడా రద్దు చేస్తున్నట్లు టీటీడీ ప్రకటించింది.

## మత్స్యకార గ్రామాలను అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తాం: మంత్రి అనిత

అనిత శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా హోంమంత్రి మాట్లాడారు. రెండేళ్ల కాలంలో సుమారు రూ.600 కోట్లతో ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామని చెప్పారు."నా నియోజకవర్గంలో మత్స్యకార సోదరులతో మంచి అనుబంధముంది. గతంలో మత్స్యకార గ్రామంలోనే టీచర్‌గా పనిచేశాను. రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్న మూడు ఫిష్ ల్యాండింగ్ సెంటర్లలో రెండు పాయకరావుపేట నియోజకవర్గానికి తీసుకొచ్చాం. నియోజకవర్గంలో 9వేల మత్స్యకార కుటుంబాలు ఉన్నాయి. మత్స్యకార గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం. ఆర్అండ్‌బీ శాఖ నుంచి రూ.100 కోట్లతో అభివృద్ధి పనులు చేశాం. ఎన్నికల వరకే పార్టీలు.. ఆ తర్వాత అభివృద్ధి, సంక్షేమమే ముఖ్యం. నియోజకవర్గానికి బీసీ బాలికల సంక్షేమ హాస్టల్ తీసుకొచ్చాం. మల్టీస్పెషాలిటీ ఆస్పత్రిని కూడా ఏర్పాటు చేస్తాం" అని అనిత హామీ ఇచ్చారు.

మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నామన్నారు. వైకాపా పాలనలో వ్యవస్థలను నిర్వీర్యం చేశారని విమర్శించారు. వైకాపా నేతలు అభివృద్ధిని చూసి ఓర్వలేక ఇష్టానుసారం మాట్లాడుతున్నారని.. కులాల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధాని నిర్మాణ పనులకు అడ్డుతగులుతున్నారని ఆరోపించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసమే నిరంతరం అనిత ఆలోచిస్తారన్నారు. ఆమె ప్రజల మెప్పు పొందారని బీసీ జనార్దన్‌రెడ్డి కొనియాడారు.

## పేద పిల్లలకు మంచి భోజనం పెడుతుంటే ఏడుపా?..

ప్రారంభించాం. వాటి పరిధిలోని 233 మంది కుక్-కమ్-హెల్పర్లు యథావిధిగా తమ విధుల్లో కొనసాగుతున్నారు. త్వరలో జిల్లాలో ఏర్పాటు చేయబోయే మరో 33 స్మార్ట్ కిచెన్ల వల్ల కూడా ఏ ఒక్కరి ఉపాధికీ నష్టం వాటిల్లదు. పైగా, ఈ కిచెన్ల నిర్వహణ ద్వారా స్వయంశక్తి సంఘాల మహిళలకు అదనంగా 38 మంది హెడ్ కుక్స్, 22 మంది అసిస్టెంట్ కుక్స్, 256 మంది హెల్పర్లు, సుమారు 76 మంది డ్రైవర్లకు ఉపాధి లభించబోతోంది. రాష్ట్రవ్యాప్తంగా వేలాది మందికి అదనపు ఉపాధి కల్పిస్తుంటే జగన్ ఎందుకు ఏడుస్తున్నారు? పేదలు బాగుపడటం ఆయనకు ఇష్టం లేదా?" అని లోకేశ్ ప్రశ్నించారు.వేతనాల బకాయిల ఆరోపణలను కూడా లోకేశ్ తోసిపుచ్చారు. "కడప జిల్లాలోని 3,450 మంది కుక్-కమ్-హెల్పర్లకు 2026 ఏప్రిల్ నెల వరకు జీతాలు పూర్తిగా చెల్లించాం. మే నెలలో పాఠశాలలకు వేసవి సెలవులు కావడంతో గౌరవ వేతనం చెల్లింపు ఉండదు. జూన్ నెల ఇంకా పూర్తి కాలేదు. మరి జగన్ ఎవరి బకాయిల గురించి ఫేక్ ఆరోపణలు చేశారో చెప్పాలి" అని ఆయన డిమాండ్ చేశారు.

స్మార్ట్ కిచెన్ల ఏర్పాటుతో విద్యార్థులకు మరింత పరిశుభ్రమైన, నాణ్యమైన భోజనం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని లోకేశ్ పునరుద్ఘాటించారు. "పేద పిల్లలకు మంచి భోజనం అందించడాన్ని, వారి ఆరోగ్యాన్ని కూడా సహించలేకపోతే ఎలా జగన్ గారు?" అంటూ మంత్రి లోకేశ్ చురకలంటించారు.

## అమరావతిపై వైసీపీ కక్షగట్టింది

ఉద్దేశపూర్వకంగా రెచ్చగొట్టేలా ఉందని, రైతులపైకి దండయాత్రలా వెళ్లి రాళ్ల దాడికి దిగడం వారి కుట్రపూరిత వైఖరికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు.

ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ.. జగన్ మోహన్ రెడ్డి పాలన విధ్వంసంతోనే మొదలైందని, ప్రజావేదిక కూల్చివేత నుంచి నేటి రాళ్ల దాడి వరకు వైసీపీ దుష్ట ఆలోచనలు బయటపడుతూనే ఉన్నాయని ఆరోపించారు. మూడు రాజధానుల పేరుతో గతంలో రైతులను నట్టేట ముంచారని, ఇప్పుడు ప్రజలు తిరస్కరించినా "మావిగన్" వంటి విచిత్రమైన పేర్లతో హాస్యాస్పదంగా వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో అమరావతిలో అభివృద్ధి పనులు వేగవంతం కావడాన్ని వైసీపీ జీర్ణించుకోలేకపోతోందని మనోహర్ పేర్కొన్నారు. భవన నిర్మాణాలు, రహదారుల పనులు చురుగ్గా సాగుతుండటాన్ని చూసి ఓర్వలేక, రాజధానిలో అలజడి సృష్టించేందుకు కుట్ర పన్నారని ఆరోపించారు. వైసీపీ అనాలోచిత చర్యలను ప్రజలు తప్పకుండా తిప్పికొడతారని ఆయన హెచ్చరించారు.

## ఉమ్మడి కుటుంబ వ్యవస్థ.. మళ్లీ రావాలి

ఎలా సమన్వయం చేసుకుంటున్నారని అడిగారు. "పిల్లల్ని కని, పెంచడం, వారి ఆలనా పాలనా చూడటం ఒక్క తల్లికి మాత్రమే పరిమితం చేయకూడదు. ఇంట్లో భర్త, ఇతర మగవాళ్లు కూడా పిల్లల పెంపకంలో బాధ్యత తీసుకోవాలి" అని ఆయన స్పష్టం చేశారు.

గతంలో ఉమ్మడి కుటుంబాలు ఉండటం వల్ల పిల్లల పెంపకంలో అందరూ భాగస్వాములయ్యేవారని గుర్తుచేశారు. పిల్లలను విలువలతో పెంచడంలో నానమ్మ, తాతయ్యలు కీలక పాత్ర పోషించేవారని అన్నారు."ఉమ్మడి కుటుంబ వ్యవస్థ చాలా బలమైనది. అలాంటి వ్యవస్థ మళ్లీ రావాలి. సంతానాన్ని ఒక సమస్యగా, భారంగా చూసే విధానం పోవాలి. ఇప్పుడు పరిస్థితులు మారాయి. సంతానం అంటే సంపద అనే పరిస్థితి వస్తోంది. అందుకే ఇద్దరు, అంతకంటే ఎక్కువ మంది పిల్లలు ఉండేలా ప్రభుత్వ పరంగా కూడా ప్రోత్సహిస్తున్నాం" అని చంద్రబాబు వివరించారు. ఈ విషయంలో తల్లిదండ్రులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ కేవీఎన్ చక్రధర్ బాబు, ఇతర ఉన్నతాధికారులు, జాతీయ ఆరోగ్య మిషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# పేదల ఉపాధిని దెబ్బతీసే విబి జిరాంజీ పథకాన్ని వ్యతిరేకించండి

## జూలై 1,2, 3 తేదీలలో నిరసనలకు వ్యవసాయ కార్మిక సంఘం పిలుపు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 28)
గ్రామీణ పేదలకు ఆసరాగా ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి పేదల పొట్ట కొట్టే వి బి జి రాంజీ పథకాన్ని తీసుకురావడాన్నీ వ్యతిరే జూలై 1,2,3 తేదీలలో పని ప్రదేశాల్లో, సచివాలయాల వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నెరుసుల వెంకటేశ్వర్లు, కంకణాల ఆంజనేయులు పిలుపు నిచ్చారు. ఆదివారం ఆ సంఘం జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసే తలంపుతో ఉన్నందున రాష్ట్రాల మీదకు నిధుల భారం నెట్టి చేతులు దులుపుకుంటున్నదని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తమ వాటా ప్రకారం రాష్ట్రంలో ఉపాధి హామీకి నిధులు కేటాయించలేమని ప్రకటించినందున ఉపాధి హామీ అమలు ఆందోళనకరంగా మారిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముందుగా 40% నిధులు కేటాయిస్తేనే మిగిలిన 60 శాతం కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తుందనీ, రాష్ట్రం కేటాయించకపోతే ఉపాధి చట్టం అటకెక్కుతుందని అన్నారు. పాత చట్టం ప్రకారం ఉపాధి శ్రామికులు ఏడాదిలో ఎప్పుడు పని అడిగితే అప్పుడు కల్పించే అవకాశం ఉందని, కొత్త చట్టంలో రెండు నెలల పాటు పని లేకుండా చేసే విధంగా నిబంధన ఉందని అన్నారు. ఈ విషయం ప్రస్తావించకుండా 125 రోజులకు పెంచామని వాగాడంబరం చేస్తున్నారని అన్నారు. పాత చట్టంలో 100 రోజులు పని ప్రకటించినా, ఆచరణలో ఏడాదికి 45 - 50 రోజులకు మించి పని చూపట్లేదు అని అన్నారు. ప్రస్తుత కేటాయింపులకు మరొక పదివేల కోట్లు కేటాయిస్తేనే 125 రోజులు పని లభించే అవకాశం ఉంటుందని అన్నారు. నిధులు పెంచకుండా 125 రోజులు పనులు ఎలా కల్పిస్తారని వారు ప్రశ్నించారు. గతంలో వేసవికాలంలో మెడికల్ కిట్లు, టెంట్లు, మంచినీళ్లు, మజ్జిగ లాంటి




సౌకర్యాలతో పాటు ఎండల తీవ్రతను బట్టి ప్రత్యేక అలవెన్స్ కూడా ఇచ్చేవారని తెలిపారు. ఇవన్నీ రద్దు చేసినందున కూలీలు క్రమంగా ఉపాధి హామీ పనులకు దూరం అయ్యే పరిస్థితులు వస్తున్నాయని అన్నారు. గతంలో కల్పించిన సౌకర్యాలు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పాత ఉపాధి చట్టాన్ని కొనసాగిస్తూ, రాష్ట్రాల మీద భారాలు రద్దు చేయాలని, ఏడాదికి కుటుంబానికి 200 రోజులు, కనీస వేతనం 600 లకు పెంచాలని డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని 2007లో అనంతపురం జిల్లాలో నాటి ప్రధానమంత్రి ప్రారంభించారని, నేటి విబి జీరాంజీని కూడా ఆంధ్రప్రదేశ్ లోనే ప్రారంభించాలని ప్రభుత్వం భావించి తిరుపతి జిల్లాలో జూలై 2వ తేదీన కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ప్రారంభిస్తున్నట్లు ఆయన అన్నారు. పేదలకు ఆసరాగా ఉన్న చట్టాన్ని నిర్వీర్యం చేయడాన్నీ నిరసిస్తూ, కొత్త పథకాన్ని రద్దు చేసి పాత చట్టాన్ని కొనసాగించాలని నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చారు. గ్రామ సచివాలయాల వద్ద, పని ప్రదేశాల్లో నిరసనలు, వినతి పత్రాలు ఇవ్వాలని ఉపాధి శ్రామికులందరికీ వారు విజ్ఞప్తి చేశారు.




ప్రకాశం | మార్కాపురం | బాపట్ల

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు | తెలుగు దినపత్రిక

29.06.26 సోమవారం




# మార్కాపురం జిల్లాలో విద్యావనాన్ని సృష్టించిన మావిళ్ళపల్లి



- మార్కాపురం, ప్రకాశం జిల్లా విద్యాశాఖాధికారులు సుబ్బారావు, రేణుక
- ఘనంగా డిప్యూటీ డిఈఓ శ్రీనివాసులు సన్మాన మహోత్సవం
- శ్రీనివాసులు దంపతులను గుర్రపుబండి పై ఘనంగా ఊరేగింపు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 28)

నూతనంగా ఏర్పడిన మార్కాపురం జిల్లాలో అంతకుముందే బాధ్యతలు స్వీకరించిన ఉప విద్యాశాఖ అధికారి మావిళ్ళపల్లి శ్రీనివాసులు ఒక విద్యావనాన్ని సృష్టించారని మార్కాపురం, ప్రకాశం జిల్లాల విద్యాశాఖ అధికారులు సామ సుబ్బారావు, సివి రేణుకలు అన్నారు. ఆదివారం స్థానిక రథం రోడ్ లోని సాయి బాలాజీ కళ్యాణ మండపంలో పొదిలి ఎంఈఓ 1, మార్కాపురం ఉప విద్యాశాఖ అధికారిగా విధులు నిర్వహిస్తున్న మావిళ్ళపల్లి శ్రీనివాసులు ఈ నెల 31వ తేదీన ఉద్యోగ విరమణ చేస్తున్న సందర్భంగా ముందస్తుగా సన్మాన మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా హాజరైన జిల్లా విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ శ్రీనివాసులు ఉపాధ్యాయ వృత్తిని హృదయాన్ని హతుక్కునే ఒక విద్యావనంగా మలిచి ఎందరో విద్యార్థులను విద్యావంతులను తయారు చేయడంతో పాటు వృత్తిని గౌరవప్రదంగా నిర్వహించారన్నారు. చేస్తున్న వృత్తితో పాటు అదనంగా సాహిత్యంలో కూడా ప్రత్యేకత సంపాదించి అందులో ఒక జీవన సౌరభాన్ని నిర్మించారని కొనియాడారు. ఉద్యోగ బాధ్యతల్లో సమస్యల పరిష్కారం దిశగా ఆయన అనుభవాలు తమకు దిక్సూచిగా ఉన్నాయన్నారు. ప్రకాశం జిల్లా విద్యాశాఖ అధికారి సివి రేణుక మాట్లాడుతూ విద్యాబోధనతో పాటు విద్యార్థులను శాస్త్ర విజ్ఞాన సాంకేతిక రంగాలను పరిచయం చేసే సైన్స్ ఉపాధ్యాయుడిగా ఉత్తమ సేవలందించారన్నారు. సమగ్ర శిక్ష అమరావతి ఏఎస్ పిడి కె రవీంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ నూతన విషయాల అన్వేషణలో పుస్తక రచనలతో పాటు పలు జాతీయ, అంతర్జాతీయ గ్రంథాల సేకరణతో పాటు అనువాద రచనలతో ఒక విజ్ఞాన భాండాగారంగా శ్రీనివాసులు మారారని అన్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు శ్రీనివాసులు సేవల అభినందించారు. పొదిలి ఎంఈఓ 2 పి నాగలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆత్మకూరు డిప్యూటీ డీఈవో జానకిరామ్, (తరువాయి 4లో...)

## గత ఐదేళ్ళుగా అమరావతిపై జగన్ విషం చిమ్మారు

- వైసీపీ కుట్రలను అమరావతి రైతులు తిప్పికొట్టారు
- వైసీపీ హయాంలో అమరావతి రైతుల పై అక్రమ కేసులు, వేధింపులతో హింసించారు
- నేడు ఏ మొహం పెట్టుకుని వైసీపీ నేతలు రాజధానికి వెళ్తారు?
- జగన్ ఇంకా మావిగన్ అంటూ ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నారు
- మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



(షణ్ముఖ వెలుగు, కొండపి, జూన్ 28)

అమరావతి రాజధానిలో జరుగుతున్న అభివృద్ధి పనులు చూసి జగన్ అండ్ కో ఓర్వలేక పోతున్నారని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మండి పడ్డారు. ఆదివారం ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెంలో మంత్రి మీడియాతో మాట్లాడుతూ మూడు రాజధానుల పేరుతో గత ఐదేళ్లు అమరావతి పై విషం చిమ్మిన జగన్ అండ్ కో నేడు రాజధానిలో జరుగుతున్న అభివృద్ధి పనులు చూసి ఓర్వలేక పోతున్నారు. అందుకే వైసీపీ రౌడీ మూకల్ని పంపి నిన్న రాజధానిలో అల్లర్లు సృష్టించేందుకు కుట్రలు పన్నారు. వైసీపీ కుట్రల్ని అమరావతి రైతులు సమర్థవంతంగా తిప్పికొట్టారు. వైసీపీ హయాంలో అమరావతి రైతులపై అక్రమ కేసులు, వేధింపులతో హింసించారు. నేడు ఏ మొహం పెట్టుకుని వైసీపీ నేతలు రాజధానికి వెళ్తారు ? అమరావతికి పార్లమెంట్ లో చట్టబద్ధత కల్పించాం, రాజధానిలో పనులు శరవేగంగా జరుగుతున్నాయి. జగన్ ఇంకా మావిగన్ అంటూ ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నారు. ప్రజలు బుద్ధి చెప్పినా జగన్ వైకరిలో ఏ మాత్రం మార్పు లేదు. జగన్ అండ్ కో కుట్రలను ప్రజలంతా గమనిస్తున్నారు, అమరావతి దేవతల రాజధాని జగన్ ఎన్ని కుట్రలు పన్నినా అమరావతిని ఏం చేయలేరని మంత్రి స్వామి అన్నారు.

## పోలియో రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

రాష్ట్ర సాంఘీక, సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి




(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జూన్ 28)

పోలియో రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాల ని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పిలుపునిచ్చారు. ఆదివారం జాతీయ పల్స్ పోలియో కార్యక్రమ ంలో భాగంగా టంగుటూరు మండలం, తూర్పు నాయుడుపాలెం గ్రామంలోని స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాన్ని మంత్రి గారు సందర్శించి, అక్కడ ఉన్న ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు ఆయన స్వయంగా నోట పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ జిల్లాలో 1,56,477, మంది 0-5 సంవత్సరాల చిన్నారులు ఉన్నారన్నారు.రాష్ట్రంలోని ప్రతి ఒక్క బిడ్డ ఆరోగ్యంగా ఉండాలనేదే ప్రభుత్వ సంకల్పమని మంత్రి స్పష్టం చేశారు. పల్స్ పోలియో ప్రజా ఉద్యమం కావాలని ఆయన అన్నారు. భారతదేశాన్ని పోలియో రహిత దేశంగా నిలబెట్టడంలో పల్స్ పోలియో కార్యక్రమం ఎంతో కీలక పాత్ర పోషించిందన్నారు. భవిష్యత్తు తరాలకు వైకల్యం లేని ఆరోగ్యకరమైన జీవితాన్ని అందించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. ఐదేళ్ల లోపు పిల్లలు ఉన్న ప్రతి తల్లిదండ్రూ బాధ్యతగా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని ఆయన చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏ ఒక్క చైల్డ్ మిస్ అవ్వకుండా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, అంగన్వాడీ, ఆశా వర్కర్లు సమన్వయంతో పనిచేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పోలియో చుక్కల ప్రాధాన్యతపై ప్రజల్లో మరింత

## పోలియో రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా పనిచేద్దాం

జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, జూన్ 28)

పోలియో రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా కలిసికట్టుగా పని చేద్దామని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత అన్నారు. జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం సందర్భంగా తర్లుపాడు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం ఆమె మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డితో కలిసి పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అప్పుడే పుట్టిన పిల్లల నుంచి 5 సంవత్సరాలలోపు వారికి రెండు చుక్కలు వేసి వారి ఆరోగ్య భవిష్యత్తుకు బాటలు వేద్దామన్నారు. జిల్లాలోని అన్ని పీ హెచ్ సీ, అంగన్వాడి కేంద్రాలు, (తరువాయి 4లో...)

## అమెరికాలో వరదల్లో కొట్టుకుపోయిన పర్చూరు యువకుడు

గాలింపు చర్యలు చేపట్టాలంటూ కేంద్ర, రాష్ట్ర మంత్రులకు ఎమ్మెల్యే ఏలూరి లేఖలు



(షణ్ముఖ వెలుగు, పర్చూరు, జూన్ 28)

అమెరికాలోని కాన్సాస్ రాష్ట్రంలో ఇటీవల సంభవించిన భారీ వరదల్లో పర్చూరు మండలం దేవరపల్లి గ్రామానికి చెందిన యువకుడు తప్పిపోయిన ఘటనపై పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కేంద్ర, రాష్ట్ర మంత్రులకు లేఖలు రాశారు. దేవరపల్లికి చెందిన దొప్పలపూడి రాంబాబు కుమారుడు వెంకటేష్ ప్రస్తుతం అమెరికాలోని ఒమాహా నగరంలో నివాసం ఉంటున్నారు. కాన్సాస్‌లోని వెల్లింగ్టన్ సమీపంలో భారీ వర్షాలు, వరదల కారణంగా ఎస్ ఆలివర్ రోడ్‌లోని 600వ బ్లాక్ ప్రాంతంలో ఆయన కొట్టుకుపోయినట్లు ఎమ్మెల్యే ఏలూరి లేఖల్లో పేర్కొన్నారు.సంఘటనా స్థలంలో వెంకటేష్ ప్రయాణిస్తున్న కారు, కారులో ఉన్న బ్యాగు లభ్యమైనప్పటికీ, సెల్ ఫోన్,అతని ఆచూకీ ఇంతవరకు లభించలేదని ఎమ్మెల్యే తన లేఖల్లో పేర్కొన్నారు.ఈ విషయంపై తక్షణమే గాలింపు చర్యలు (తరువాయి 4లో...)




## ఎన్యూమరేషన్ డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జూన్ 28)

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమంలో భాగంగా చేస్తున్న ఎన్యూమరేషన్ డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత బిఎల్‌ఓలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ క్యాంపెయిన్ డే సందర్భంగా ఆదివారం మార్కాపురం పట్టణంలోని తర్లుపాడు రోడ్డు లోని నీళ్ల ట్యాంక్ ఏరియా, పీఎస్ కాలనీ ప్రాంతాల్లో ఈ డిజిటలైజేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సిబ్బంది నిర్లక్ష్యం చేయకుండా ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ పూర్తి వివరాలు తెలుసుకొని నమోదు చేయాలన్నారు. జూలై 15 లోపు ఈ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేసి సమగ్ర వంతమైన ఓటర్ జాబితాను తయారు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా ప్రాంతాల పరిధిలోని బిఎల్వోలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మార్కాపురం జిల్లాలో విద్యావనాన్ని సృష్టించిన మావిళ్ళపల్లి









పొదిలి తాసిల్దార్ ఎంవి కృష్ణారెడ్డి, ఎంపీడీవో ఏ శ్రీనివాసులు, సిడిపిఓ సుధా మారుతి, మార్కాపురం జిల్లా ఏసీఇ ఆర్ కొండారెడ్డి, జిల్లా ఎంఈఓల సంఘం అధ్యక్షులు డి రామిరెడ్డి, యుటిఎఫ్




పిఆర్‌టియు జిల్లా నాయకులు వీరారెడ్డి, పి బాల వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి, పొదిలి ఏఎంసీ చైర్మన్ సయ్యద్ ఇమాంస, మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, టిడిపి నాయకులు గునుపూడి భాస్కర్, కాటూరి నారాయణ ప్రతాప్, వరికుంట్ల అనిల్, మీగడ ఓబుల్‌రెడ్డి, సామంతపూడి నాగేశ్వరరావు, తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కల్లం సుబ్బారెడ్డి, మువ్వల పార్థసారధి, దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి (హనీమూన్), తానికొండ వెంకట్రావు, ఎస్ఎన్ పాడు, కనిగిరి ప్రాంత ఎంఈఓలు ఎం వెంకట్‌రెడ్డి, సంజీవ, వి నారాయణరెడ్డి, ఆర్ శ్రీనివాసరావు, ప్రసాదరావు, పొదిలి నూతన ఇన్‌ఛార్జి ఎంఈఓ బాదం వెంకటేశ్వరరెడ్డి, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు కేసిహెచ్ బ్రహ్మానందరెడ్డి, పి నారాయణ, ఎస్ వెంకటేశ్వరరెడ్డి, యు శ్రీనివాసరావు, దివ్వెల సురేష్ బాబు, ఆర్‌విఎన్ భరత్, పి ఆర్‌టియు నాయకులు పిల్లి రమణారెడ్డి, వైయస్ఆర్టీఎఫ్






నాయకులు యోగిరెడ్డి, వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, బంధుమిత్రులు వందలాదిగా తరలివచ్చి భారీగా సన్మానించారు. ఈ సందర్భంగా పొదిలి మండల పరిషత్ కార్యాలయం నుండి రథం రోడ్డులోని సాయి కళ్యాణమండపం వరకు మునుపెనన్నడూ లేని విధంగా డిప్యూటీ డీఈఓ మావిళ్ళపల్లి శ్రీనివాసరావు, అరుణ దంపతులను అంగరంగ వైభవంగా గుర్రపు బండి పై ఊరేగించారు.







## అమెరికాలో వరదల్లో కొట్టుకుపోయిన పర్చూరు యువకుడు

చేపట్టాలని, అమెరికా రాయబార కార్యాలయానికి విషయాన్ని తెలియజేయాలని ఎమ్మెల్యే ఏలూరి మూడు వేర్వేరు లేఖల ద్వారా ఆయా మంత్రులను కోరారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకు రాసిన లేఖలో, తప్పిపోయిన వ్యక్తి కోసం గాలింపు చర్యలు చేపట్టేలా అమెరికా రాయబార కార్యాలయానికి విషయాన్ని పంపించాలని కోరారు. రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి నారా లోకేష్ కు రాసిన లేఖలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున కూడా ఈ విషయాన్ని కేంద్రం, అమెరికా రాయబార కార్యాలయం దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కు రాసిన లేఖలో కూడా ఇదే అంశంపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.మూడు లేఖల్లోనూ ఎమ్మెల్యే, వెల్లింగ్టన్‌లో సంభవించిన భారీ వరదల్లో దేవరపల్లి యువకుడు కొట్టుకుపోయినట్లు పేర్కొంటూ, బాధితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టి, వివరాలను రాష్ట్రానికి తెలియజేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయాన్ని స్థానిక కుటుంబ సభ్యుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే ఏలూరి సహాయ చర్యలు చేపట్టేందుకు ముమ్మర ప్రయత్నాలు చేపట్టారు.

## పోలియో రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి



అవగాహన కల్పించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఒకవేళ ఈరోజు రాలేకపోయిన వారికి, రాబోయే రెండు రోజుల్లో సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేస్తారని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యశాఖాధికారి టి.వెంకటేశ్వర్లు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, గ్రామ ప్రముఖులు, వైద్యాధికారులు, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా పనిచేద్దాం




పాఠశాలల్లో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. మూడు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో సిబ్బంది ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. జిల్లాలో మొత్తం 1,08,053 చిన్నారులకు ఈ పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ పోలియో వ్యాధి నుంచి చిన్నారులు రక్షించడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో వాణిశ్రీ, డిప్యూటీ డిఎంహెచ్వో మానసే, డిఐఓ సృజన, జిల్లా మలేరియా అధికారి రాహుల్, ఇతర వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ను పరిశీలించిన మండల తహాశీల్దార్



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, జూన్ 28)

ఓటరు జాబితాలను నవీకరించాలనే లక్ష్యంలో ఎన్నికల కమిషన్ ఉద్దేశించిన స్పెషల్ ఇన్‌టెన్సివ్ రివిజన్(ఎస్ఐఆర్) ప్రక్రియను మండల తహాశీల్దార్ జె ప్రభాకరరావు ఆదివారం స్వయంగా పరిశీలించారు. మండలంలోని కడవకుదురు నందూ నిర్వహిస్తున్న ఓటర్ల సవరణ జాబితా డోర్ టు డోర్ సర్వే ప్రక్రియను బిఎల్ఓ వెంకటరావుతో కలసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ జె ప్రభాకరరావు, బిఎల్ఓ వెంకట్రావు, లాయర్ ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

## అపర భగీరథుడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి

### 77వ జయంతి పోస్టర్‌ను ఆవిష్కరించిన వైఎస్ షర్మిల రెడ్డి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 28)

అపర భగీరథుడు అయిదు కోట్ల ఆంధ్రుల గుండెల్లో కొలువైన సంక్షేమ సారధి, రైతన్నల పెన్నిధి, కాంగ్రెస్ పార్టీ రథసారథి, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి 77వ జయంతి సందర్భంగా రాష్ట్ర అసంఘటిత కార్మికుల, ఉద్యోగుల కాంగ్రెస్ చైర్మన్, దర్శి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త కైపు వెంకటకృష్ణారెడ్డి సారధ్యంలో రూపొందించిన పోస్టర్‌ను ఆదివారం హైదరాబాదులోని లోటస్ పాండ్‌లోని వైఎస్ షర్మిల రెడ్డి నివాసంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా, ఇతర నాయకుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జూలై నెల 8వ తేదీ స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డి జయంతి కార్యక్రమాన్ని రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో, అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో ఘనంగా నిర్వహించాలని, అదే విధంగా ఇడుపులపాయలోని వైయస్ ఘాట్‌లో జరిగే జయంతి కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొనాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా ఈ పోస్టర్‌ను రూపొందించిన కైపు కృష్ణారెడ్డిని వైఎస్ షర్మిలరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.




# పోలియో రహిత సమాజమే లక్ష్యం



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, జూన్ 28)

పోలియో రహిత సమాజమే మన లక్ష్యమని రాజు ఉదయ్ భాస్కర్‌రెడ్డి, రేవు నంచార్లు, పత్తిపాటి నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం మండలంలోని కొత్తపాలెం సచివాలయం నందు నిర్వహించిన పోల్స్ పోలియో కార్యక్రమంలో హాజరై చిన్నరులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమన్ని ప్రారంభించారు. 0-5 సంవత్సరాల చిన్నారులకు రెండు పోలియో చుక్కలు వేయిస్తే పోలియోను తరిమేసిన వారవుతారన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కమ్మవారి సేవా సంఘం కమ్మ కులానికే కాదు

## ఇతర కులాలకి కూడా ప్రోత్సాహం అందిస్తుంది

## పోతినేని శ్రీనివాసరావు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 28)

పేద విద్యార్థులందరినీ గుర్తించి వారి ఉన్నత విద్యకు ప్రోత్సాహన్ని ఇవ్వాలని ఉద్దేశంతో ప్రకాశం జిల్లా కమ్మ వారి సేవా సంఘం 1కె డోనార్ ద్వారా స్థాపించిన 18 నెలల్లోనే 250 మంది విద్యార్థులకు రూ.65 లక్షల ఫీజు చెక్కులను అందజేయడం చాలా సంతోషంగా ఉందని పిఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్స్ అధినేత పోతినేని శ్రీనివాసరావు (పిఎస్ఆర్) ఆనందాన్ని వ్యక్తం చేశారు. కమ్మ సేవా వారి సంఘం అంటే కమ్మవారికి మాత్రమే కాకుండా ఇతర అన్ని కులాల విద్యార్థులకు కూడా ఫీజులు చెల్లించడం ఒక్క ప్రకాశం జిల్లా కమ్మ వారి సేవా సంఘానికి మాత్రమే సాధ్యమన్నారు. రథానికి రథ సారథి గొప్పవాడు అయితే ఆ రథం ఎంతో దూరం పరిగెడుతుంది అదేవిధంగా కమ్మ వారి సేవా సంఘానికి మండవ మురళీకృష్ణ కూడా ఒక గొప్ప నాయకుడని అతని వల్లే కమ్మవారి సేవా సంఘం దినదిన అభివృద్ధి చెందుతుందని పిఎస్ఆర్ అన్నారు. ప్రకాశం జిల్లాలో ప్రజా ప్రతినిధులు కూడా కమ్మ సేవా సంఘానికి వన్ కే డోనర్ క్లబ్‌లో సభ్యత్వం తీసుకుంటున్నారని దీని వల్ల ప్రకాశం జిల్లా కమ్మ వారి సేవా సంఘం అభివృద్ధి చెందుతుందన్నారు.

# రేపల్లె తాలుకా ఏపీజిఇఏ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



(షణ్ముఖ వెలుగు, రేపల్లె, జూన్ 28)

బాపట్ల జిల్లా రేపల్లె తాలుకా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఆదివారం రేపల్లె కమ్యూనిటీ హాల్ నందు జిల్లా హడాక్ కమిటీ చైర్మన్ జివివి రాఘవరెడ్డి, కన్వీనర్ పి శ్రీనివాసరావు అధ్వర్యంలో కె రోశయ్య , ఎన్‌పి పుల్లారావు పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో నూతన కమిటీ ఎన్నకైంది. సంఘం ప్రెసిడెంట్ గా డాక్టర్ వై రాజేష్ బాబు, సేక్రటరి గా డాక్టర్ సిహెచ్ రాఘవరావు, ట్రెజరర్‌గా జి వి శ్రీనివాసరావు, అసోసియేట్ ప్రెసిడెంట్ ఎన్ కిషోర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గా కె జగదీష్ చంద్రబోస్, వైస్ ప్రెసిడెంట్లు షేక్ నాగుర్ బి, వై ఎన్ ప్రకాష్, కె శివాజీ, సిహెచ్ సుధీర్ బాబు, జాయింట్ సెక్రెటరీలుగా పి ఏడుకొండలు, బి బాల ఏసు కుమార్, ఆర్ విశ్వతేజ, ఎ విర్లాంకయ్యలు ఎన్నికయ్యారు.

# పలువురు అమ్మవారిశాల అధ్యక్షులను మర్యాదపూర్వకంగా కలిసిన వైశ్య ప్రముఖులు

## జిల్లా అధ్యక్షులు, కమిటీ సభ్యులకు అడుగడుగునా సాదర ఆహ్వానం శాలువాలతో ఘనంగా సత్కరించిన ఆలయ కమిటీ పెద్దలు





(షణ్ముఖ వెలుగు, బద్వేల్, జూన్ 28)

కడప జిల్లా ఆర్యవైశ్య (రూరల్) సంఘం నూతన అధ్యక్షులుగా నియమితులైన వల్లంకొండు వెంకటరమణ తన కార్యవర్గంతో కలిసి ఆదివారం జిల్లాలోని పలు మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాలలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి శాల అధ్యక్షులను, ఆలయ కమిటీ పెద్దలను వారు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. జిల్లా కమిటీ బృందం మొదటగా జీవీ సత్రం అమ్మవారి శాల అధ్యక్షులు దుగ్గిశెట్టి వెంకటసుబ్బయ్యను, అనంతరం జమ్మలమడుగు అమ్మవారి శాల అధ్యక్షులు మల్లెంకొండు సుబ్రహ్మణ్యంను కలుసుకుంది. ఆ తర్వాత పులివెందుల అమ్మవారి శాల అధ్యక్షులు దేసు శ్రీనివాసులు, వేంపల్లి అమ్మవారి శాల అధ్యక్షులు తోటంశెట్టి చంద్రశేఖర్, నందిమండలం అమ్మవారి శాల అధ్యక్షులు ఆరవేటి లక్ష్మీనారాయణ, అలాగే ప్రొద్దుటూరులో కడప జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం రూరల్ అధ్యక్షులుగా సన్నుతి హేమంత్ సహా పలువురు కమిటీ సభ్యులను మర్యాదపూర్వకంగా కలిసి





శాలువాలతో సత్కరించడం జరిగింది .ఈ సందర్భంగా జిల్లా కమిటీ నాయకులను ఆయా ఆలయాల కమిటీ పెద్దలు సాదరంగా ఆహ్వానించి, పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ పర్యటనలో భాగంగా పలువురు స్థానిక ప్రెసిడెంట్లను శాలువాలతో సత్కరించిన జిల్లా కమిటీ, వారికి జిల్లా ఉపాధ్యక్షులుగా నూతన బాధ్యతలను అప్పగించింది. అనంతరం ఈ బృందం ప్రముఖ పుణ్యక్షేత్రమైన గండి వీరాంజనేయ స్వామి వారిని, వేంపల్లి ప్రాంతంలోని నందీశ్వర ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.

జిల్లా యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా దొంతు సతీష్

వేంపల్లి పట్టణానికి చెందిన ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ దొంతు సతీష్‌ను ఆర్యవైశ్య యువజన సంఘం రూరల్ జిల్లా కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించారు. అమ్మవారి సన్నిధిలో ఆయనకు శాలువా కప్పి, ఈ నియామకాన్ని అధికారికంగా ప్రకటించారు.

ఎఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సెక్రటరీ సివి నాగేశ్వరరావు, జిల్లా వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ ఎలిశెట్టి ప్రసాద్, ప్రముఖ నాయకులు పబ్బతి చక్రపాణి, పత్తి హరీష్, పలు అమ్మవారిశాల కమిటీ సభ్యులు, వైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.





# నక్కలదిన్నెలో పల్స్ పోలియో విజయవంతం

(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, జూన్ 28)






చాపాడు మండలంలోని నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏడు ఆయుస్మాన్ ఆరోగ్య కేంద్రాల పరిధిలోని గ్రామాల బూత్ లలో 0-5 సంవత్సరాల చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు నక్కల దిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ పి ఓబులేసు, డాక్టర్ పి కావ్య మాధురి తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ. ఆరోగ్య కేంద్రం పరిధిలో అన్ని గ్రామాలలో పల్స్ పోలియో విజయవంతం అయిందన్నారు. అల్లాడుపల్లె ఆయుస్మాన్ ఆరోగ్య మందిర్‌లో బద్వేలు డిప్యూటీ డియం హెచ్ఓ డాక్టర్ మల్లేష్ పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారని డాక్టర్ పి ఓబులేసు తెలియజేశారు. పిహెచ్‌సి పరిధిలో డాక్టర్ పి ఓబులేసు అన్ని పోలియో కేంద్రాలు పర్యవేక్షిస్తూ కుందూనది పరిసరాల్లో పని చేస్తున్న వారి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. డాక్టర్ పి కావ్య మాధురి ఎన్ అనంతపురం, యన్ ఒబాయపల్లె పోలియో కేంద్రాలలో చంటి బిడ్డలకు పోలియో చుక్కలు వేశారు. ఆరోగ్య విస్తరణ అధికారి యం రాఘవయ్య ఎనిమిది పోలియో కేంద్రాల పర్యవేక్షణ చేస్తూ ఎక్కడ పోలియో సిబ్బందికీ ఇబ్బంది కలగకుండా చూశారని తెలిపారు. అలాగే సూపర్ వైజర్స్ ప్రసాద్, భవానీ, రూట్ సూపర్ వైజర్స్ గా పని చేసినట్లు తెలియజేశారు. కార్యక్రమంలో యంఎల్‌హెచ్‌పిలు కీర్తి, పర్వాట్ అంజుం, రాజ రాజేశ్వరి, సుమలత, శివమ్మ, ఉషా, నీలావతి, ఎఎన్‌యంలు ఆరోగ్య మేరీ, లక్ష్మీ, కీర్తిదాయనీ, చంద్రకళ, శశిరాణి, అంజనమ్మ, సింధు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, చిన్నారులు పాల్గొన్నారు.

# రెండు పోలియో చుక్కలు జీవితానికి శ్రీరామరక్ష -యాగంటి




(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జూన్ 28)

జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా మాచర్ల పట్టణంలోని నెహ్రు నగర్ అర్బన్ హెల్త్ క్లినిక్ సెంటర్‌లో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్, టీడీపీ సీనియర్ నాయకులు యాగంటి మల్లికార్జునరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాగంటి మాట్లాడుతూ పోలియో రహిత సమాజమే కూటమి ప్రభుత్వ లక్ష్యం. అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామన్నారు. గత ప్రభుత్వాలు తీసుకున్న ముందస్తు చర్యల ఫలితంగా గత 18 సంవత్సరాలుగా రాష్ట్రంలో ఒక్క పోలియో కేసు కూడా నమోదు కాలేదు. ఇదే స్ఫూర్తిని కొనసాగిద్దామన్నారు. పుట్టిన 5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి ఆరు నెలలకు ఒకసారి తప్పనిసరిగా 2 పోలియో చుక్కలు వేయించాలన్నారు. 5 సంవత్సరాలు నిండే ముందు బూస్టర్ డోస్ వేయించి పిల్లల



బంగారు భవిష్యత్తుకు బాటలు వేయండన్నారు. రెండు చుక్కలు....జీవితానికి రక్ష అని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా నారా చంద్రబాబునాయుడు భారీ ఎత్తున నిధులు ఆరోగ్యశ్రీ కేటాయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నెహ్రు నగర్ హెల్త్ క్లినిక్ డాక్టర్ గోలి ద్రాక్షయణ, మాచర్ల పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కెమెరా దుర్గారావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మద్దిగడుపు వెంకటరామిరెడ్డి, దుర్భాగుల ప్రసాద్‌రావు, మాచర్ల పట్టణ ప్రధాన కార్యదర్శి బండ్ల శీను, చందు గౌడ్, పులుసు రఘురెడ్డి, పిన్నంశెట్టి కృష్ణ, యూనిట్ ఇన్చార్జి శంకర్ నాయక్ ,ఏఎన్‌ఎం రాజకుమారి, అంగన్వాడీ, ఆశా వర్కర్లు, కార్యకర్తలు, వార్డు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరులో ఘనంగా వాసవి క్లబ్ 'డాన్ టు డస్క్' ఉదయాస్తమాన సేవలు

## ఒకే రోజు 7 సేవా కార్యక్రమాలు, 3 సంస్థాగత కార్యక్రమాలు పూర్తి

### ఆకట్టుకున్న ఎలైట్ ఫ్యామిలీస్ సేవా నిరతి

### ప్రెసిడెంట్ రాజా వెంకట వరలక్ష్మి





(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, జూన్ 28)

వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ సిద్ధా వెంకట సూర్య ప్రకాష్‌రావు, ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ (డాన్ టు డస్క్ ఇన్‌ఛార్జ్) గార్లపాటి శ్రీనివాసులు ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు పట్టణంలో 'డాన్ టు డస్క్ – 2026' (సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు) ఉదయాస్తమాన సేవా కార్యక్రమాలను ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. వాసవి క్లబ్ ఎలైట్ ఫ్యామిలీస్ (ప్రొద్దుటూరు) ఆధ్వర్యంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిరంతరాయంగా 7 అద్భుత సేవా కార్యక్రమాలు, 3 సంస్థాగత కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేసినట్లు క్లబ్ ప్రెసిడెంట్ రాజా వెంకట వరలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు.

**భక్తిశ్రద్ధలతో గోసేవ – వాటర్ ట్యాంక్ వితరణ**

పోలీస్ కాలనీ, సద్గురు సాయి నగర్‌లోని 'గోకృతి గోశాల' యందు గోసేవ కార్యక్రమాన్ని చేపట్టారు. దాతలు తడికమళ్ళ పవన్ కుమార్, కవిత దంపతుల సౌజన్యంతో 10 వేల రూపాయల విలువైన వాటర్ ట్యాంక్‌ను ఏర్పాటు చేశారు. ఈ ట్యాంక్‌ను కార్యక్రమ ముఖ్య అతిథి, సిల్వర్ స్టార్, మాగులూరి వెంకట రామ సుధాకర్ రావు (ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ – మల్టిపుల్) ప్రారంభించారు. అనంతరం గోపూజ నిర్వహించి ఆవులకు ఆకుకూరలు, క్యారెట్లు, దోసకాయలను ఆహారంగా తినిపించారు.

**ప్రజల సౌకర్యార్థం సిమెంట్ బెంచీల ఏర్పాటు :**

గీతాశ్రమం వీధిలోని నామా ఎరుకలయ్య శ్రీకృష్ణ గీతాశ్రమంలో ప్రజలు కూర్చోవడానికి సిమెంట్ బెంచీలను అమర్చారు. జోన్ చైర్పర్సన్ గుండా పద్మనాభయ్య, క్లబ్ ప్రెసిడెంట్ రాజా వెంకట వరలక్ష్మిల కుమార్తె చిరంజీవి గుండా వెంకట లహరి తను దాచుకున్న పాకెట్ మనీతో ఒక బెంచీని, అలాగే దాతలు దశమందం శ్రీనివాసరావు – జయలక్ష్మమ్మ దంపతుల సహకారంతో మరో బెంచీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దాతలను, చిరంజీవి భరత్‌ను క్లబ్ తరఫున ఘనంగా సన్మానించారు.

**అత్యవసర సేవల నంబర్ల పోస్టర్ ఆవిష్కరణ :**

జనసమ్మర్ధం ఎక్కువగా ఉండే నామా ఎరుకలయ్య శ్రీకృష్ణ గీతాశ్రమం ఆవరణలో ప్రజల అత్యవసర అవసరాల కోసం 'ఎమర్జెన్సీ కాంటాక్ట్ నంబర్స్' పోస్టర్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మాలేపాటి సాయినాథ్ ఆర్థిక సహకారం అందించారు.

**ప్రభుత్వ ఆసుపత్రిలో 'రక్తదాతల లెక్సీల' ఏర్పాటు :**

ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యవసర సమయాల్లో గర్భిణులకు, ప్రమాద బాధితులకు రక్తం అందించే సంకల్పంతో.. జిల్లా సహాయ అగ్నిమాపక అధికారి పాలగిరి బసివిరెడ్డి సహకారంతో అగ్నిమాపక సిబ్బంది (రక్తదాతల) వివరాలు, ఫోన్ నంబర్లతో కూడిన భారీ ఫ్లెక్సీలను ఆసుపత్రిలోని లేబర్ రూమ్, ఎమర్జెన్సీ వార్డుల వద్ద ఏర్పాటు చేశారు. ఈ సేవా కార్యక్రమానికి సహకరించిన మాలేపాటి సాయినాథ్, హాస్పిటల్ సూపరింటెండెంట్ ఆనందబాబు, డాక్టర్ గోపాల్‌లకు క్లబ్ నిర్వాహకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**వృద్ధాశ్రమానికి ఫస్ట్ ఎయిడ్ కిట్ పంపిణీ :**

నందునూరుపల్లె రోడ్డు, అయ్యప్పస్వామి గుడి ఎదురుగా ఉన్న 'మదర్ థెరిసా వృద్ధాశ్రమం' లోని వృద్ధుల ఆరోగ్య రక్షణ కొరకు రూ.1,500ల విలువైన ప్రథమ చికిత్స పేటికను అందజేశారు. దీనిని నందకీ మెడికల్ ఏజెన్సీస్ అధినేత మోహన్ విరాళంగా అందించారు.

**టెన్త్ క్లాస్ టాపర్లకు ప్రతిభా పురస్కారాలు :**

రాజుపాలెం మండలం, కొర్రపాడు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పదో తరగతి ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించి ప్రతిభ కనబరిచిన 10 మంది విద్యార్థులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. వారికి భవిష్యత్తులో ఉపయోగపడే ఫైల్స్, పెన్నులను బహుమతిగా అందజేశారు.

**'వాసవి విశిష్ట వాలంటీర్లు' గా గుర్తింపు :**

క్లబ్ సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ విశేష సేవలందిస్తున్న ఐదుగురు ఉత్తమ వాసవి క్లబ్ సభ్యులను ఎంపిక చేసి, వారిని 'వాసవి విశిష్ట వాలంటీర్ల'గా గుర్తించారు. వీరి వివరాలను తదుపరి పురస్కారాల కొరకు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్‌కు సిఫార్సు చేశారు.

**ముగింపు వేడుక :**

ఉదయాస్తమాన సేవా యజ్ఞాన్ని విజయవంతం చేయడంలో వాసవి క్లబ్ ఎలైట్ ఫ్యామిలీస్ ప్రెసిడెంట్ రాజా వెంకట వరలక్ష్మి, సెక్రటరీ పాలాది వెంకట స్వరూప్ కుమార్, ట్రెజరర్ నూకల కవితలు ముందుండి నడిపించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ కో–ఆర్డినేటర్ దిండుకుర్తి నాగభూషణం, వైస్ గవర్నర్ పబ్బతి దక్షిణామూర్తి, రీజినల్ చైర్పర్సన్ సగళా మహేంద్ర, జోన్ చైర్పర్సన్లు గుండా పద్మనాభయ్య, రొట్టెల వినోద్, క్లబ్ ఈసీ సభ్యులు, దాతలు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రెసిడెంట్ రాజా వెంకట వరలక్ష్మి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

# నిండు జీవితానికి రెండు చుక్కలు



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జూన్ 28)

మండలంలోని 23 గ్రామాల్లో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా పై రెడ్డిపాలెం ప్రాథమిక పాఠశాల లో కొండపి ఏఎంసీ చైర్మన్ కర్ణ తిరుపతమ్మ మాట్లాడుతూ పోలియో రహిత సమాజమే లక్ష్యమని ఆమె తెలిపారు. ఐదు సంవత్సరాల చిన్నారులకు రెండు పోలియో చుక్కలు వేయిస్తే పోలియోను తరిమివేసిన వారవుతారని అన్నారు. వైద్యాధికారి రవికిరణ్ మాట్లాడుతూ మండలంలో 23 పోలియో బూతుల్లో మొత్తం 3706 చిన్నారులకు పోలియో చుక్కలు వేసేమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డాక్టర్ పి సుజాత, వైద్య అధికారులు మల్లికార్జునరావు, సునీల్‌రెడ్డి, సింధు, సిహెచ్‌ఓ భాస్కరరావు, గిరిజ, ఐడిపిఎస్ సూపర్వైజర్ రిజ్వాన, ఎంఎల్‌హెచ్‌పి, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఓ వరం

### పేదల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే కూటమి లక్ష్యం

### మంత్రి గొట్టిపాటి రవి కుమార్





(షణ్ముఖ వెలుగు, అద్దంకి, జూన్ 28)

ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్‌ఎఫ్) పేద కుటుంబాలకు పెద్ద భరోసాగా నిలుస్తోందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావించి కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని చెప్పారు. అద్దంకి నియోజకవర్గ పర్యటనలో భాగంగా సంతమాగులూరు మండలం పుట్టవారిపాలెంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి సీఎంఆర్‌ఎఫ్ కింద 103 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. అలాగే అత్యవసర వైద్య చికిత్స కోసం 27 మందికి లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్‌వోసీ) పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు వైద్య ఖర్చులు భారంగా మారకుండా ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు చేరేలా కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్నామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.

# ఎస్ఐఆర్ పై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలి

### విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, జూన్ 28)

కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై నియోజకవర్గంలోని ప్రతి ఓటరుకి పూర్తి అవగాహన కల్పించాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పార్టీ శ్రేణులకు సూచించారు. నియోజకవర్గ పరిధిలోని మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌చార్జిలతో సంతమాగులూరులోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ ప్రాధాన్యాన్ని ప్రజలకు వివరించి, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియ పారదర్శకంగా, సమగ్రంగా జరిగేలా పార్టీ శ్రేణులు ప్రజలకు అవసరమైన సమాచారం అందించాలని కోరారు. ముఖ్యంగా వయోజన ఓటర్లందరూ ఎస్ఐఆర్ కార్యక్రమంలో పాల్గొని తమ వివరాలను సరిచేసుకునేలా అవగాహన కల్పించాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అద్దంకి నియోజకవర్గం పరిశీలకులు మద్దిరాల గంగాధర్, అద్దంకి పట్టణ, ఐదు మండలాల పార్టీ అధ్యక్షులు, 12 క్లస్టర్ల ఇంచార్జ్‌లు, తెలుగు దేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పిల్లలను చదివించి మంచి పౌరులుగా తీర్చిదిద్దాలి

### ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 28)

పిల్లలను చక్కగా చదివించి మంచి పౌరులుగా తీర్చిదిద్దాలని స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు అన్నారు. ఒంగోలు మండలం ఉలిచి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు దాతల సహాయంతో సైకిల్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. బాలికలు ఎక్కువ మార్కులు సాధించి ఉత్తీర్ణులు అవుతున్నారని నేడు బాలికలైన, బాలురైన ఇద్దరినీ సమానంగా అందరు కూడా చదివించాలన్నారు. తల్లిదండ్రులు పిల్లలను కష్టపడి చదివించాల్సిన బాధ్యత ఉన్నదన్నారు. ఇతర దేశాలలో కూడా ఉద్యోగాలు చేసేందుకు విద్యార్థులు వెనుకాడట్లేదని, మంచి అవకాశాలు ఉన్నాయని అవకాశాలను అందిపుచ్చుకోవాలంటే విద్య ఎంతో అవసరమన్నారు. ఉపాధ్యాయ బృందం కూడా ఎక్కువ శాతం రిజల్ట్ వచ్చే విధంగా కృషి చేసి పాఠశాలల్లో ఎక్కువ మంది చేరే విధంగా చూడాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. సైకిళ్ళు అందించిన దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పిడిసిసి బ్యాంకు చైర్మన్ డాక్టర్ కామపిల్లి సీతారామయ్య, ఐఏఎస్ అకాడమీ చైర్మన్ బాలలత, దుగ్గినేని వెంకటరావు, 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంక దినకర్, ఏపీసీపీడీసీఎల్ ఎస్ఈ కట్ట వెంకటేశ్వర్లు, మాజీ ఏఎంసీ చైర్మన్ కామేపల్లి శ్రీనివాసరావు, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు పోలవరపు వెంకటరామయ్య, గ్రామస్తులు, అధికారులు పాల్గొన్నారు.

# పవన్ సేవలు చిరస్మరణీయం

## నిబద్ధత కలిగిన సైనికుడిని కోల్పోయాం

## ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య



(షణ్ముఖ వెలుగు, యద్దనపూడి, జూన్ 28)

తెలుగుదేశం పార్టీ ఒక నిబద్ధత కలిగిన సైనికుడిని కోల్పోయిందని, దివంగత వెంపరాల పవన్ సేవలు పార్టీ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పేర్కొన్నారు. పవన్ జయంతిని పురస్కరించుకుని యద్దనపూడి మండలం చింతపల్లిపాడులో ఆదివారం నిర్వహించిన ఉచిత ఆరోగ్య శిబిరం, రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన, సేవా కార్యక్రమాలను ప్రారంభించి అనంతరం సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ, వెంపరాల పవన్ రాజకీయాలను ప్రజాసేవకు వేదికగా మలుచుకుని పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమించారని అన్నారు. తెలుగుదేశం పార్టీ విజయాల కోసం ఆయన చేసిన కృషి, అంకితభావం కార్యకర్తలకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు విజయానికి, చీరాలో తన గెలుపు కోసం పవన్ ఎంతో నిబద్ధతతో పనిచేశారని గుర్తు చేసుకున్నారు. అలాంటి కార్యకర్తను కోల్పోవడం పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. పవన్ జయంతిని పురస్కరించుకుని రక్తదాన శిబిరం, ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించడం ఆయనకు నిజమైన నివాళిగా నిలుస్తుందన్నారు. రక్తదానం ద్వారా అవసరమైన వారికి ప్రాణదానం చేసినట్లేనని, ఇటువంటి సేవా కార్యక్రమాల్లో యువత మరింత చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండి, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడంతో పాటు ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. అనంతరం రక్తదాన శిబిరంలో పాల్గొన్న యువకులకు ఎమ్మెల్యే కొండయ్య ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందిస్తూ, సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని ఆకాంక్షించారు. తొలుత పవన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారి కొండవీటి శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ నాయకులు రంగయ్య చౌదరి, తారక రామారావు, నారాయణస్వామి, సాంబయ్య, సుబ్బయ్య, ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయం ప్రతినిధి కొమ్మినేని వెంకట్, టిపిడబ్ల్యు జిల్లా అధ్యక్షుడు కళ్యాణ్ రామ్, మహేష్ , ప్రజాప్రతినిధులు, వైద్య బృందం, యువత, గ్రామస్థులు పాల్గొన్నారు.





# సాయి కృష్ణ కేసులో పోలీస్ " సిట్ " వేసిన కూటమి ప్రభుత్వం

క్రాంతి మాదిగ కేసులో తమ " స్టాండ్ " తెలపాలి

ఖాకి నయుమ్ నాగరాజును సాయి కృష్ణ కేసులో అరెస్టు చేసి జైలుకు పంపించిన ముఖ్యమంత్రి క్రాంతి మాదిగ కేసులో ఎస్సీ, ఎస్టీ యాక్ట్ కూడా ఎందుకు వేయించలేదు?

రాజధాని పరిరక్షణ సమితి వైసీపీ నాయకుల పై ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టించటం కూటమి ప్రభుత్వ కుటిల రాజకీయానికి నిదర్శనం

నీలం నాగేందర్రావు ధ్వజం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 28)

రౌడీ షీటర్ గాదే సాయి కృష్ణ ను కిరాతకంగా హత్య చేసి శవాన్ని మాయం చేసిన ఖాకి నయుమ్ కేసు లో " సిట్ " వేసిన కూటమి ప్రభుత్వం క్రాంతి మాదిగ భల్మన్మరణం కేసు లో ఎస్సీ ఎస్టీ యాక్ట్ కూడా వేయకుండా నాగరాజును కాపు కాస్తు ఎస్సీ ఎస్టీ యాక్ట్ గా కేసును మార్చకుండా "స్టాండ్" తీసుకున్నదని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేందర్రావు ఆరోపించారు. ఆదివారం సమితి కార్యాలయంలో జరిగిన సమావేశంలో నీలం నాగేందర్రావు మాట్లాడుతూ విజయవాడలో జరిగిన గాదే సాయి కృష్ణ కిరాతక ఖాకి హత్య శవ దహనం కేసులో కుటుంబ సభ్యులను తమ ఇంటికి పిలిపించుకొని ఓదార్చి "న్యాయం" చేసిన చంద్రబాబు పెద్ద మాదిగనని చెప్పుకుంటూ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కూటమి ప్రభుత్వ గెలుపు కోసం కృషిచేసిన తమకు పరిచయస్తుడైన పేరు పోగు వెంకటేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించకపోవడం ముఖ్యమంత్రికి మాదిగల ప్రాణాలపై ఉన్న ప్రేమకు నిదర్శనం అన్నారు. క్రాంతి మాదిగ తన చావుకు కృష్ణలంక సీఐ నాగరాజు వేధింపులు చిత్రహింసలే కారణమని తను మాదిగ కులంలో పుట్టటమే నేరమైందని సెల్ఫీ వీడియో ప్రపంచమంతా చూచిన పోలీసులు బి.ఎన్.ఎస్ సెక్షన్ 108 ఎస్సీ ఎస్టీ యాక్ట్ ఇంతవరకు వేయలేదు అన్నారు. మాదిగ సామాజిక వర్గానికి చెందిన మాజీ మంత్రి, ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్ క్రాంతి మాదిగ ఇంటికి వచ్చి మొక్కుబడిగా పరామర్శించి వెళ్లేరే కానీ చట్ట ప్రకారం సెక్షన్ కూడా మార్పించలేదన్నారు. ప్రతిపక్షాలపై విరుచుకుపడుతూ పోలీస్ అరాచకాలను సమర్థిస్తూ తెనాలిలో మాల యువకులను పోలీసులు కొడితే తప్పేమిటన్న రాజ్యాంగ నిపుణురాలు హోం మంత్రి అనిత విజయవాడలో ఉండి కూడా కనీసం క్రాంతి మాదిగ కుటుంబాన్ని పరామర్శించలేదన్నారు. పాయకరావుపేటలో మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ మేకప్ మంత్రి అని హేళన చేశాడని కేసు పెడితే పోలీసులు కనీసం కేసు కట్టలేదన్నాడు. హోంమంత్రి మీద కులాభిమానంతో జవహర్ ఎస్సీ కమిషన్ చైర్మన్గా కేసు కట్టించారన్నారు. గాదే సాయి కృష్ణ హత్య కేసులో సిట్ ఖాకి నయుమ్ నాగరాజు స్నేహితులను సిబ్బందిని అదుపులోనికి తీసుకొని విచారిస్తుందే గాని తమ చేసిన ఫిర్యాదు ఆందోళన మేరకు విజయవాడ ఉత్తర ఎసిపి సత్యానందమును విచారణ అధికారిగా నియమించారు గాని చట్టపరమైన సెక్షన్లు మార్చలేదన్నారు. పెద్ద మాదిగనని డప్పు కొట్టిన చంద్రబాబు తమ గెలుపు కోసం కృషిచేసిన క్రాంతి మాదిగ తండ్రి పేరు పోగు వెంకటేశ్వరరావు ఇంటికి వెళ్లి



పరామర్శించి సాయి కృష్ణ తల్లికి చేసిన న్యాయం చేయాలన్నారు. అమరావతి రైతుల భూములను కూటమి ప్రభుత్వ బలవంతపు భూ సేకరణ భూములు రైతులను ఇబ్బంది పెడుతున్న ఘటనల పై నిజ నిర్ధారణకు వెళ్లిన రాజధాని పరిరక్షణ కమిటీ నాయకులపై కూటమి ప్రభుత్వం గుండా గిరి చేయించడం దారుణం అన్నారు. అమరావతి రైతు పరిరక్షణ కమిటీ నాయకులైన పేర్ని నాని, అంబటి రాంబాబు, లేళ్ల అప్పిరెడ్డి, మొండితోక అరుణ్ కుమార్ లాంటి వారి పై తుళ్లూరు సిఐ వీరేంద్ర బాబు చేత ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టించటం కూటమి ప్రభుత్వ కుటిలత్వానికి నిదర్శనమన్నారు. కిరాతక ఖాకి నాగరాజు పై క్రాంతి మాదిగ కేసులో దళిత సంఘాల ఆందోళన చేస్తున్న చట్టపరంగా ఎస్సీ, ఎస్టీ యాక్ట్ మార్చకుండా చోద్యం చూస్తున్న చంద్రబాబు ప్రభుత్వం తుళ్లూరు సిఐ వీరేంద్ర బాబు చే అమరావతి పరిరక్షణ కమిటీ నాయకుల పై ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టించటం ప్రభుత్వ పాలనలో ఎస్సీ, ఎస్టీ యాక్ట్ను అధికార పార్టీ ఉపయోగించుకుంటున్న తీరుకు దర్పణం అని ఆరోపించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దార అంజయ్య, కాకుమాను రవి, మాదిగ పరిరక్షణ సమితి కన్వీనర్ పత్రా బంగారం, మాల సభ కన్వీనర్ మేడికొండ మురళి, యానాది పరిరక్షణ సమితి కన్వీనర్ కోలా జీవరత్నం, తదితరులు పాల్గొన్నారు.

## బస్టాండ్లో పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, జూన్ 28)

గిద్దలూరు బస్టాండ్లో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని గిద్దలూరు బీజేపీ పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ శంకర్ తన కుమారుడు, కుమార్తెతో కలిసి ప్రారంభించారు. చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయన, తల్లిదండ్రులు ఐదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అప్పిశెట్టి ఉదయ శంకర్ మాట్లాడుతూ, పోలియో నిర్మూలనలో పల్స్ పోలియో కార్యక్రమం ఎంతో కీలకమైందని, ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయడం ద్వారా వ్యాధిని పూర్తిగా నిర్మూలించవచ్చని అన్నారు. ఎలాంటి అపోహలకు తావివ్వకుండా తల్లిదండ్రులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, స్థానిక ప్రజలు, బీజేపీ నాయకులు చంద్రమోహన్, బిజెపి టౌన్ వైస్ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు బిజెపి నాయకులు వెంకటేశ్వర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజానికి కృషి చేయాలి ఎమ్మెల్యే ముత్తుముల



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, జూన్ 28)

పోలియో రహిత సమాజానికి కృషి చేయాలని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్రెడ్డి అన్నారు. ఆదివారం జాతీయ పల్స్పోలియో దినోత్సవం సందర్భంగా పట్టణంలోని రైల్వే స్టేషన్లో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో 0-5 సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నేతలు, వైద్యాధికారులు, వైద్యఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పోలియో రహిత భవిష్యత్తు మనందరి బాధ్యత టీడీపీ నియోజకవర్గ ఇన్ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జూన్ 28)

పోలియో రహిత భవిష్యత్తు మనందరి బాధ్యత అని టిడిపి నియోజకవర్గ ఇన్ఛార్జి గూడూరి ఎరిక్షన్బాబు అన్నారు. మండలంలోని మల్లవరం గ్రామ అంగన్వాడీ కేంద్రంలో ఆదివారం నిర్వహించిన జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయించారు. ఈ సందర్భంగా ప్రతి తల్లిదండ్రులు తమ ఐదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు మెట్టు శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ పెద్ద గురవయ్య, రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ నక్క శ్రీను, మండల పార్టీ నాయకులు మిల్లు కొండారెడ్డి, నీటి సంఘం అధ్యక్షుడు చిన్న కొండారెడ్డి, ఆనకాల శ్రీను, కార్యకర్తలు, ఆశా వర్కర్స్, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## 48వ డివిజన్లో పోలియో చుక్కలు వేసిన డివిజన్ నాయకులు పాలపర్తి లక్ష్మీనారాయణ







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 28)

48వ డివిజన్లో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్రావు ఆదేశాల మేరకు అశ్విని హాస్పిటల్లో పల్స్ పోలియో కార్యక్రమంలో డివిజన్ నాయకులు పాలపర్తి లక్ష్మీనారాయణ పాల్గొని 5 సంవత్సరాలలోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5 ఏళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, పోలియో రహిత సమాజానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి ఎస్కె సాహినా, నాయకులు పాలపర్తి సురేంద్ర ప్రభు, వేమూరి శ్రీనివాసరావు,ఏఎన్ఎం నాగాంజలి, ఆశా వర్కర్ సామ్రాజ్యం, అంగనవాడి టీచర్ తోట కృష్ణకుమారి, శ్రీదేవి, పి కృష్ణవేణి, తదితరులు ఉన్నారు.

# పోలీసు లాకప్ డెత్లపై పార్లమెంటులో మాట్లాడాలి

విసికె పార్టీ అధినేత తిరుమావల్వన్ కు దళిత నేత నీలం ఫిర్యాదు

జులై 11న విజయవాడలో బాధితులతో సమావేశం ఏర్పాటు చేయాలని నీలంకు తిరుమావల్వన్ సూచన



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 28)

కూటమి ప్రభుత్వంలో దళితులపై అగ్రకుల హింస కంటే పోలీస్ రాజ్య హింస పెరిగిపోయిందని దళితులని పోలీస్ స్టేషన్ లోనే లాకప్ డెత్ లు చేస్తున్నారని, బలవన్ మరణానికి పాల్పడేలా చిత్రహింసలు పెడుతున్నారని విముక్తి చిరుతల కక్షి అధినేత పార్లమెంటు సభ్యులు తిరుమావల్వన్కు దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు ఫిర్యాదు చేశారు. శనివారం రాత్రి ఒంగోలు విచ్చేసిన తిరుమవల్వన్ను కలిసి రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలపై కూటమి ప్రభుత్వం కక్ష పూర్వకంగా వ్యవహరిస్తుందని ఎస్సీ, ఎస్టీ రాజ్యాంగ హక్కులకు తూట్లు పొడుస్తుందని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ చట్టం అమలు చేయకుండా అగ్రకుల ముద్దాయిలకు గొడుగు పడుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ ఫిర్యాదులను విచారించకుండానే కేసు నమోదు చేయవలసి ఉండగా మెడికో లీగల్ కేసును కూడా ఎఫ్ఐఆర్ చేయడం లేదన్నారు. జాతీయ కమిషన్ ఫిర్యాదులను కూడా కేసు కట్టమని అడిగితే ఒంగోలు డిఎస్పి ఎస్సీ, ఎస్టీ ఫాక్ట్స్ కేసులో కూడా కౌంటర్ కేసులు కట్టిస్తున్నారన్నారు. ఇటీవల విజయవాడలో పేరిపోగు క్రాంతి కుమార్ మాదిగ స్థానిక సీఐ నాగరాజు వేధింపులచే చిత్రహింసకు గురై బలవన్మరణం చెంది నెల రోజులైనా వీడియో వైరలైన అత్తుని తండ్రి పేరు పోగు వెంకటేశ్వరరావు విజయవాడ పోలీస్ కమిషనర్కు ఫిర్యాదు చేసిన ఎస్సీ, ఎస్టీ యాక్ట్ గా మార్చలేదన్నారు. హోంమంత్రి అనిత మాదిగ కులస్థురాలు అయి కూడా క్రాంతి కుమార్ కుటుంబాన్ని పరామర్శించలేదన్నారు. ఎస్సీ కమిషనర్ చైర్మన్ జవహర్ మాదిగ కులస్తుడైనప్పటికీ మొక్కుబడిగా వచ్చి వెళ్ళాడే గాని సెక్షన్ మార్చటానికి ఆదేశాలు ఇవ్వలేదన్నారు. అలాగే కర్నూలు జిల్లాలో మాల గంగమ్మ పోలీస్ కస్టడీలో మరణించిందని ఈ మాల మహిళ లాకప్ డెత్ పై హైకోర్టులో (పిల్) వేసామని విచారణ జరుగుతుందన్నారు.

అలాగే గోదావరి జిల్లాలో ఆకివీడు సీఐ కాళికా చరణ్ వీధి నవీన్ కుమార్ అనే దళిత యువకుడిని పోలీస్ స్టేషన్కు పిలిచి బట్టలు ఇప్పించి లాఠీలతో చిత్రహింసలు పెడితే మే 12వ తేదీ గడ్డి మందు తాగి బలవన్ మరణం చెందాడన్నారు. కానీ ఈ కేసులో ఎస్సీ, ఎస్టీ యాక్ట్ కేసులు కట్టకుండా కూటమి పోలీస్ అధికారులు ఖాకి కథలు చెబుతున్నారన్నారు. రాష్ట్రంలో దళితులు పోరాడి సాధించుకున్న ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేయకుండా కౌంటర్ కేసులు పెట్టి ఎస్సీ, ఎస్టీ భూములను కూడా లాక్కుంటుందన్నారు. దళిత యువకుల పై రౌడీషీట్లు, గంజాయి కేసులో పెడుతూ టెర్రరైజ్ చేస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వ ఖాకి హింస లాకప్ డెత్ పై పార్లమెంట్లో ప్రశ్నించాలని వినతి పత్రాన్ని తిరుమవల్వన్కు అందజేశారు. విజయవాడలో కూటమి ప్రభుత్వ బాధితుల పై కౌంటర్ కేసులు, ఎస్సీ, ఎస్టీ ఫిర్యాదులు నమోదు చేయని పోలీసు అధికారుల పై ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదు చేసే అంశాల పై న్యాయ కోవిదులతో సమావేశం జులై 11వ తేదీన ఏర్పాటు చేయాలని తిరుమవల్వన్ దళిత నేతం నీలంకు సూచించారు. తిరుమవల్వన్ను కలిసిన వారిలో దారా అంజయ్య, మేడికొండ మురళి, పత్రా బంగారం, దేవరపల్లి గోపి, తదితరులు ఉన్నారు.

## 22సి సమస్యను పరిష్కరించండి మంత్రి గొట్టిపాటికి విన్నవించిన బాధితులు



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, జూన్ 28)
అద్దంకి పట్టణంలోని సర్వే నంబర్ 986లో ఉన్న 5.51 ఎకరాల ప్రైవేటు పట్టా భూమి 22సి కింద నమోదు చేసి దేవాదాయశాఖ పరిధిలోకి చేర్చడంతో తమకు అన్యాయం జరిగిందని బాధితులు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ దృష్టికి తీసుకొచ్చారు. ఆదివారం సంతమాగులూరు పుట్టవారిపాలెం క్యాంపు కార్యాలయం నిర్వహించిన ప్రజా వేదిక కార్యక్రమంలో మంత్రిని కలిసిన బాధితులు, తమ భూమిని తిరిగి తమ పేర్లపై నమోదు చేసి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. బాధితుల వినతిపై స్పందించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెంటనే దేవాదాయ శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడారు. సమస్యపై సమగ్రంగా పరిశీలించి, అర్హులైన వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భూ యాజమాన్య హక్కులకు భంగం కలగకుండా, నిబంధనల ప్రకారం సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.

## సత్యనారాయణ స్వామివ్రతంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జూన్ 28)
కందుకూరు పట్టణంలోని సింహాద్రి నగర్‌లో కొండముడుసుపాలెం గ్రామానికి చెందిన కంచర్ల కోటేశ్వరరావు నూతన గృహప్రవేశం సందర్భంగా ఆదివారం వైభవంగా సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు వార్డు అధ్యక్షుడు ఉప్పుటూరి విష్ణు, అన్న క్యాంటీన్ చైర్మన్ కొండలరావు, పలువురు టిడిపి నాయకులు ఉన్నారు.

## మండలంలో 98 శాతం పల్స్ పోలియో





(షణ్ముఖ వెలుగు, సీఎస్‌పురం, జూన్ 28)
మండలంలోని గ్రామాల్లో 0-5 సంవత్సరాలు 3891 గాను 3792 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసి 98 % సాధించినట్లు వైద్యులు ఎస్ మురళి తెలిపారు. ఈ పోలియో చుక్కల కార్యక్రమంలో డాక్టర్ ఎస్ కె షంషుద్దీన్, సీహెచ్ మురళి, కే కొండయ్య, జి రామకృష్ణ, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సేవా రంగంలో ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం రాష్ట్రానికే ఆదర్శం

## ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు

















(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జూన్ 28)
సేవా రంగంలో ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచిందని, ఈరోజు ఇంత భారీ ఎత్తున చేస్తున్న సేవా కార్యక్రమం చరిత్రలో నిలిచిపోతుందని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు అన్నారు. ఇంత పెద్ద ఎత్తున విద్యార్థులకు ఫీజులు అందజేసిన ఘనత ప్రకాశం జిల్లా కమ్మ వారి సేవా సంఘానికి దక్కిందని, ఓవైపు సామాజిక సేవ చేస్తూనే ఐక్యతను చాటాలని పేర్కొన్నారు. ఒంగోలు ఎస్‌జివిఎస్ కళ్యాణ మండపంలో జరిగిన విద్యార్థులకు ఫీజుల చెల్లింపు కమ్మ కుటుంబికుల ఆత్మీయ సమ్మేళనం అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షత వహించిన ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం అధ్యక్షులు మండవ మురళీకృష్ణ కమ్మవారి సేవా సంఘం చేస్తున్న కార్యక్రమాలను, వాటికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరిని ఆయన గుర్తుకు చేసుకొని కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు జనార్ధన్ మాట్లాడుతూ ఓవైపు సామాజిక రంగం తో పాటు వివిధ రంగాల్లో ప్రముఖులైన ఎంతమంది తమ కుటుంబీకుల సహకారం కూడా తీసుకొని ఐక్యతతో ముందుకు వెళ్లాలని అన్నారు. తాను కూడా వన్ కే డోనర్స్ క్లబ్ లో సభ్యత్వం తీసుకుంటానని, ప్రతి నెల 1000 రూపాయలు కడతానని ఆయన పేర్కొన్నారు. మనం ఐక్యంగా ఉంటేనే బలంగా ఉంటామని బలంగా ఉంటేనే సేవా కార్యక్రమాలు చేయవచ్చునని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఐదు లక్షల విరాళం ఇచ్చిన దేవి సీ ఫుడ్స్ లక్ష విరాళం ఇచ్చిన పోలినేని వెంకటేశ్వర్లు కు ఆయన అభినందనలు తెలియజేశారు. అనంతరం 250 మంది విద్యార్థులకు రూ.65 లక్షల రూపాయల ఫీజుల చెక్కులను అందజేశారు. అత్యంత భారీ ఎత్తున జరిగిన ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు కంచర్ల శ్రీకాంత్, సంతనూతలపాడు ఎమ్మెల్యే బి యన్ విజయ్ కుమార్, 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్, మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫరూక్, కమ్మ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నాదెండ్ల బ్రహ్మయ్య చౌదరి, పిడిసిసి బ్యాంక్ చైర్మన్ కామేపల్లి సీతారామయ్య, కాంటినెంటల్ కాఫీ లిమిటెడ్ చైర్మన్ చల్లా రాజేంద్రప్రసాద్, ఐఏఎస్ అకాడమీ వ్యవస్థాపకులు మల్లవరపు బాలలత, రాజనీతి ఛానల్ ఎండి కల్లూరి సురేష్,ప్రముఖ వ్యాపారవేత్త పావులూరి శ్రీనివాసరావు, కాకతీయ విద్యా ట్రస్ట్ కార్యదర్శి గూడూరి సత్యనారాయణ, గ్రేటర్ విజయవాడ కమ్మవారి సేవా సంఘం అధ్యక్షులు వీరమాచినేని రంగప్రసాద్, కాకతీయ సేవా సమాఖ్య ఏపీ చైర్మన్ కొడాలి వెంకట సుబ్బారావు, పోతినేని శ్రీనివాసరావు (పిఎస్ఆర్), ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం ప్రధాన కార్యదర్శి ఆలా హనుమంతరావు, వన్ కే డోనర్స్ క్లబ్ చైర్మన్ పాటిబండ్ల వెంకటేశ్వర్లు, కమ్మవారి సేవా సంఘం కోశాధికారి మందాడి రాఘవరావు, రావుల పద్మజ, బొడ్డపాటి వెంకట్, కోటపాటి కాశీరావు, వడ్డెమ్పూడి సుజాత, ఇంకా అనేక మంది ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమానికి సంధాన కర్తలుగా ఓరుగంటి వెంకటేశ్వర్లు, మండవ సుబ్బారావులు వ్యవహరించారు.

# దాతల సహకారంతో విద్యార్థులకు బ్యాగులు, ఇతర వస్తువులు పంపిణీ



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, జూన్ 28)
స్వర్గీయ పెరుమాళ్ళ వెంకటేశ్వర్లు, ధర్మపత్ని సరస్కమ్మలు నంద్యాలలో నివాసం ఉంటున్నారు. పుట్టి పెరిగిన గ్రామాన్ని కన్నతల్లిలా భావించి వారి కుమారుడు బాల మోహన్‌రావు వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం విద్య వ్యవస్థ పై ఉన్న మమకారంతో మండలంలోని జగన్నాథపురం ప్రాథమిక పాఠశాలలోని సుమారు 50 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.320 ల చొప్పున విలువచేసే బ్యాగులను విద్యార్థులకు ఉచితంగా అందజేసి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు. అదే విధంగా అదే పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయుడు ఎస్సెట్టి వెంకట జగన్ బాబు కూడా రూ.3000ల విలువ చేసే పలకలు, నోట్ బుక్కులు, పెన్నులు, పెన్సిళ్లు, కాఫీ రైటింగ్ బుక్స్ లు అందజేశారు. అదే విధంగా మండల కేంద్రమైన తర్లుపాడు గ్రామంలోని స్థానిక హిందూ ఎలిమెంటరీ పాఠశాలలోని విద్యార్థులకు పెరుమాళ్ల బాల మోహన్‌రావు వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం సుమారు రూ.5,000 విలువచేసే పలకలు, బలపాలు, నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్లు, ఎరేజర్లు పంపిణీ చేశారు. దీంతో ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి దేవరకొండ సుజాత మాట్లాడుతూ బాల మోహన్‌రావు పుట్టిన ఊరు పై ఉన్న మమకారాన్ని, విద్యా వ్యవస్థ పై ఉన్న అభిమానాన్ని, విద్యార్థుల పై ఉన్న ప్రేమను చాటుకున్నారని అన్నారు. అంతే గాక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పనిచేస్తూ పాఠశాలలు దాతలు సహకారంతో అభివృద్ధి పరచడమే కాక సామాజిక సేవ తత్పరతను కలిగిన జగన్ను మరి వారిద్దరిని అభినందించారు. అంతేకాక విద్యార్థులు ఈ వస్తువులన్నింటిని సక్రమంగా వినియోగించుకొని విద్యలు రాణించాలన్నారు. భవిష్యత్తులో నేటి బాలలే రేపటి పౌరులుగా తీర్చిదిద్దబడి ఎంతోమంది విద్యార్థులకు ఇలాంటి దాతలు స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడాలని కోరింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారిని డి సుజాత, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎం రాయలమ్మ, కే జగన్ బాబు, ఆయా పాఠశాలల చైర్మన్లు పి ఫిరోజ్‌ఖాన్, టి అనిల్ కుమార్, దాత పెరుమళ్ళ బాలమోహన్‌రావు, ఉపాధ్యాయ బృందం ఎం అనుష, తిరుమల కృష్ణకుమారి, విజయ, మస్తాన్, జి వెంకటేశ్వర్లు, వాసవి క్లబ్ మహిళ అధ్యక్షురాలు కొప్పరపు రత్నమ్మ, ఖీతర సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారిణి డి సుజాత దాతలను గౌరవపూర్వకంగా శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# కరేడులో పల్స్ పోలియో





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జూన్ 28)
మండలంలోని కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 25 బూతులు రెండు రూట్లు ఒక మొబైల్ టీం మొత్తం పిల్లలకు 3664 పిల్లలకు కాను 3202 పిల్లలకి పోలియో చుక్కలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని కందుకూరు డిప్యూటీ డిఎంహెచ్ఓ ఊర్మిళాదేవి పరిశీలించారు. కరేడు వైద్యాధికారులు డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ శ్రీజరెడ్డి కార్యక్రమాన్ని పరివేక్షించారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

## పోలియో చుక్కలతో చిన్నారులకు రక్ష

**ఐదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా డ్రాప్స్ వేయించండి**
**కందుకూరులో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నాగేశ్వరరావు**






**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జూన్ 28)**
కందుకూరు పట్టణంలోని క్లబ్ రోడ్డులో గల, అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆదివారం ఉదయం ప్రారంభించారు. పలువురు చిన్నారులకు ఆయన స్వయంగా పోలియో చుక్కలు వేశారు. పోలియో నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, ఐదేళ్ల లోపు చిన్నారులందరికీ తప్పక పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా 30 వేల కేంద్రాలలో, సుమారు 50 లక్షల మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమం జరుగుతోందని ఎమ్మెల్యే నాగేశ్వరరావు అన్నారు. కందుకూరు అర్బన్ పరిధిలో 4,067 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కొర్రపాటి అనూష, డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ ఓ ఊర్మిళాదేవి, డాక్టర్ బ్యులాగ్రేస్, ఏఎన్ఎం ఇంటూరి పద్మావతి, పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కొచ్చెర్ల శ్రీను, కాకుమాని మాల్యాద్రి, సీనియర్ నాయకులు ఉప్పుటూరి శ్రీనివాసరావు, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు కల్లూరి శైలజ, అన్న క్యాంటీన్ చైర్మన్ కొండలరావు, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ రూబీ, పార్టీ నాయకులు జియావుద్దీన్, మూసా, జయకృష్ణ, పలువురు నేతలు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు అంగన్వాడీ సిబ్బంది, పాల్గొన్నారు.

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జూన్ 28)**
మార్కాపురం కలెక్టరేట్లో ఈ నెల 29వ తేదీ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ఉదయం 10 గంటల నుండి 1 గంటల వరకు జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు వారి సమస్యలను అర్జీల రూపంలో స్పష్టంగా రాసుకొని అధికారులకు అందజేయాలన్నారు. అదే విధంగా 1100 నెంబర్ కు ప్రజలు ఎవరైనా సరే కాల్ చేసి అర్జీ నమోదు చేసుకోవడంతో పాటు వారి అర్జీ స్థితిని తెలుసుకోవచ్చన్నారు. అలాగే అర్జీదారులు ప్రభుత్వ వెబ్సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. జిల్లాలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## రజక సోదరుల న్యాయమైన డిమాండ్లను సీఎం దృష్టికి తీసుకువెళ్తాం

**మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి**

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జూన్ 28)**
రజక సోదరుల న్యాయమైన డిమాండ్లను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్తామని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. పట్టణంలోని సౌజన్య ఫంక్షన్ హాల్లో ఆదివారం జరిగిన మార్కాపురం జిల్లా రజక ఆత్మీయ సమ్మేళనానికి మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి, రాష్ట్ర శాసనమండలి సభ్యులు దువ్వారపు రామారావు, ఎర్రగొండపాలెం టిడిపి ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్బాబు విచ్చేసి రజక సోదరులకు తమ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా రజకుల ముద్దుబిడ్డ స్వర్గీయ చిట్యాల ఐలమ్మ మనవరాలు చిట్యాల శ్వేత తెలంగాణ రాష్ట్రం నుండి విచ్చేసి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ రజక సోదరుల్లో మంచి వక్తలు ఉన్నారని, ఇది చూస్తుంటే చాలా ఆనందంగా ఉందన్నారు. చాలా కాలంగా ఉన్న రజక సోదరులను ఎస్సీల్లో చేర్చడం డిమాండ్ కొరకు తామందరూ మద్దతు ఇస్తామని, ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2014-19 కాలంలో ప్రత్యేక కమిషన్ వేశారని అన్నారు. ప్రతి రజకుల న్యాయమైన డిమాండ్లకు తామందరూ మద్దతు ఇస్తామని ఎల్లప్పుడూ మీ వెంటే ఉంటామని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పరిపాలనలో అన్ని వర్గాలు సుభిక్షంగా ఉంటాయని, మీరందరూ ఐకమత్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చునని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో రజక సోదరీ, సోదరీమణులు ఏకగ్రీవంగా తెలుగుదేశంపార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమం తెలుగుదేశం నాయకులు కనిగిరి బాల వెంకటరమణ ఎంతో వ్యయ ప్రయాసలకు ఓర్చి అద్భుతంగా కార్యక్రమాన్ని నిర్వహించారని ఆయనను ప్రత్యేకంగా ఎమ్మెల్యే అభినందించారు. ఈ సమ్మేళనంలో వందలాదిమంది రజక సోదరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.













## దళిత యువకుల మృతి కేసులో పారదర్శక విచారణ

**మైదుకూరు డీఎస్పీ రాజేంద్ర ప్రసాద్**
**విచారణాధికారిగా ప్రొద్దుటూరు ఏఎస్పీ విభూ కృష్ణ ఐపీఎస్ నియామకం**
**చలో కడప నిరసనలు విరమించుకోవాలని పోలీసు శాఖ విజ్ఞప్తి**

**(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, జూన్ 28)**
బ్రహ్మంగారి మఠం దళిత యువకుల మృతి కేసులో పోలీసు శాఖ అత్యంత పారదర్శకంగా, చట్టపరంగా వ్యవహరిస్తోందని మైదుకూరు డీఎస్పీ రాజేంద్ర ప్రసాద్ స్పష్టం చేశారు. కడప జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు శనివారం ఆయన మీడియా సమావేశం నిర్వహించి కేసు పురోగతిని వెల్లడించారు.

**కీలక విచారణాధికారిగా ఐపీఎస్ అధికారి**

ఫిబ్రవరి 5వ తేదీన ఇద్దరు దళిత యువకులు కాలువలో పడి మృతి చెందిన ఘటనపై దళిత సంఘాలు పలు అనుమానాలు వ్యక్తం చేశాయని డీఎస్పీ తెలిపారు. బాధితులకు న్యాయం జరగాలంటూ 'చలో కడప' కార్యక్రమానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో, వారి డిమాండ్లను ఎస్పీ గారు సానుకూలంగా పరిశీలించారన్నారు. దళిత సంఘాల విజ్ఞప్తి మేరకు ఈ కేసును ఉన్నత స్థాయి దర్యాప్తు కోసం ప్రొద్దుటూరు ఏఎస్పీ విభూ కృష్ణకి అప్పగించినట్లు ప్రకటించారు.



**ఎస్ఐ పాత్రపై అంతర్గత విచారణ**

ఎఫ్ఐఆర్ నమోదు చేయడంలో బ్రహ్మంగారి మఠం ఎస్ఐ చట్టపరంగా వ్యవహరించలేదనే ఆరోపణలు వచ్చాయని, దీని పై సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని ఎస్పీ మైదుకూరు డీఎస్పీ కార్యాలయాన్ని ఆదేశించారని ఆయన పేర్కొన్నారు.

**వేగవంతమైన ఎఫ్ఎస్ఎల్ దర్యాప్తు**

ఘటన సమయంలో మృతులతో పాటు ఉన్న ప్రధాన సాక్షికి సంబంధించిన వీడియోను ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీకి పంపించామని డీఎస్పీ వివరించారు. ఈ నివేదికను వీలైనంత త్వరగా రప్పించడం కోసం ఒక 'స్పెషల్ మెసెంజర్'ను కూడా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

**నిరసనలు విరమించుకోవాలని విజ్ఞప్తి :**

బాధిత కుటుంబాలకు న్యాయం చేసేందుకు పోలీసు యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటోందని, కావున పద్మశ్రీ మందకృష్ణ మాదిగతో పాటు రాష్ట్ర, జిల్లా స్థాయి దళిత సంఘాలు, అనుబంధ సంఘాలు తమ నిరసన కార్యక్రమాలను విరమించుకోవాలని డీఎస్పీ రాజేంద్ర ప్రసాద్ పోలీసు శాఖ తరపున విజ్ఞప్తి చేశారు.

## డ్రైనేజ్, కాలువలోని మురికిని తొలగించేందుకు చర్యలు చేపట్టండి

**కలెక్టర్ విజయ సునీతతో ముస్లిం సోదరుల ఆవేదన**





**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, జూన్ 28)**
మండల కేంద్రమైన తర్లుపాడు లోని స్థానిక మసీద్ సమీపాన ఉన్న ముస్లిం బజార్లోని డ్రైనేజీ కాలువలలో మురుగునీరు పేరుకు పోయిందని, దాని ద్వారా రోడ్లపై మురికి నీరు ప్రవహిస్తూ దుర్వాసన వెదజల్లుతూ దోమలకు నిలయంగా మారిందని, దీంతో మసీదులోకి ప్రార్థనలకు వెళ్లే భక్తులకు చాలా ఇబ్బందికరంగా ఉందని పలువురు ముస్లిం సోదరులు జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీతకు విన్నవించారు. రాబోయే వర్షాకాలంలో సీజనల్గా వ్యాపించే వ్యాధుల వలన స్థానికులు మలేరియా, డెంగ్యూ, జలుబు, దగ్గు, విషజ్వరాల బారినపడే అవకాశాలు మెండుగా ఉన్నాయని ముస్లిం బజారులలోని ముస్లిం పెద్దలు ఎస్ కె మహబూబ్ భాషా రిటైర్డ్ ఆర్మీ, ఎస్ కే భాష, పఠాన్, కరీముల్లాలు జిల్లా కలెక్టర్కు వారి ఆవేదనను తెలియజేశారు. అనంతరం సమస్యతో కూడిన అర్జీని సమర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ముస్లిం సోదరులతో మాట్లాడుతూ అర్జీని పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి గ్రామంలోని అన్ని కాలువలలో పేరుకుపోయిన మురికిని తొలగించేందుకు తక్షణమే తగిన చర్యలు చేపడతానని తెలిపారు.

## పదవీ విరమణ అంటే సేవలకు ముగింపు కాదు అది ఒక కొంగ్రొత్త అధ్యయనానికి నాంది

**రాష్ట్ర బిజెపి మహిళా మోర్చా కార్యదర్శి బెల్లంకొండ విజయలక్ష్మి**





**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 28)**
ఆదివారం పట్టణంలోని సాయి బాలాజీ కళ్యాణ మండపంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, మార్కాపురం జిల్లా ఉప విద్యాశాఖ అధికారి మావిళ్ళపల్లి శ్రీనివాసులు ఉద్యోగ విరమణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర బిజెపి మహిళా మోర్చా సెక్రటరీ బెల్లంకొండ విజయలక్ష్మి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఒక ఉద్యోగం కాదు అది ఒక యజ్ఞం అన్నారు. ఆ యజ్ఞాన్ని జీవితాంతం నిబద్ధతతో, నిజాయితీతో నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయులు మావిళ్ళపల్లి శ్రీనివాసులు ఒకరని కొనియాడారు. పాఠశాల అభివృద్ధికి, విద్యా ప్రమాణాల పెంపుదలకు, ఉపాధ్యాయులకు మార్గదర్శకత్వం వహిస్తూ ఎన్నో విలువైన సేవలందించారన్నారు. ఉద్యోగులకు ఉద్యోగ విరమణ అంటే సేవలకు ముగింపు కాదు... అది కొంగొత్త అధ్యయనానికి నాంది అన్నారు. శ్రీనివాసులు విద్యా రంగానికి, సమాజానికి సేవలు అందిస్తూ యువతకు స్ఫూర్తిగా నిలుస్తారని విశ్వసిస్తున్నామన్నారు. వారికి మంచి ఆరోగ్యం, ఆనందంతో పాటు భగవంతుడు ఆయురారోగ్యాలు కలిగించాలని కోరుకుంటూ వారికి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## పల్స్ పోలియో కార్యక్రమ వివరాలు తెలుసుకున్న మార్కాపురం జిల్లా వైద్యాధికారిణి వాణిశ్రీ



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 28)**
పట్టణంలోని ఆదివారం జరిగిన పల్స్ పోలియో కార్యక్రమానికి మార్కాపురం జిల్లా వైద్యాధికారిణి వాణిశ్రీ ఆర్టీసీ బస్టాండ్ నందు గల ట్రాన్సిట్ బూత్, పొదిలి 5వ సచివాలయంను సందర్శించి ఎంతమందికి పల్స్ పోలియో చుక్కలు వేశారని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. సాయంత్రం లోగా మండలంలోని 0-5 సంవత్సరాల లోపు పిల్లలు అందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయించవలసినదిగా సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారిని డాక్టర్ వాణిశ్రీ, అర్బన్ పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ శరత్చంద్ర, హెచ్వి మెరీనా, శ్రీనివాస్రెడ్డి, ఎమ్మెల్సీ కుమార్, ఆశా శిరమని, మరి కొంత మంది హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎరిక్షన్బాబును కలిసిన గుండంచర్ల, కలనూతల, సుంకేసుల నిర్వాసితులు



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, జూన్ 28)**
శనివారం జరిగిన వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు (2351 మందికి) రూ.300 కోట్లా రూపాయల పరిహారం అందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలుపుతూ, ఈ కార్యక్రమం విజయవంతం అయిన సందర్భంగా యర్రగొండపాలెం నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబుని గుండంచర్ల, కలనూతల, సుంకేసుల నిర్వాసితులు మర్యాదపూర్వకంగా కలిసారు. పెద్దారవీడు మండల తెలుగుయువత అధ్యక్షులు గుండంచర్ల, గ్రామం నిర్వాసితులు నందిరెడ్డి చంద్రశేఖరరెడ్డి, సీనియర్ నాయకులు చింతగుంట సుబ్బా రామిరెడ్డి, చంద్రగుంట్ల నాగేశ్వరరావు, భీమవరం ప్రసన్న కుమార్, నల్లూరి నాగయ్య, దర్శనం భాస్కర్ శాలువా, పూలమాలలతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు పరిధిలోని నిర్వాసిత రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దారవీడు మండలం టీడీపీ అధ్యక్షుడు మెట్టు శ్రీనివాసరెడ్డి, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.